

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం | 31 అక్టోబర్ 2023 | www.navatelangana.com

అభ్యర్థుల బ్యాంకు ఖాతాను జాప్యం చేయొద్దు

- 10 లక్షలకు మించి లావాదేవులపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా



కరువు మండలంగా దుమ్ముగూడెంని ప్రకటించాలి

- ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : సీపీఐ(ఎం)





కాంగ్రెస్ హామీలు ఆర్భాటాలే

- రెండు రోజుల్లో జిల్లాకు గోదావరి జలాలు
- సీఎం సభను జయప్రదం చేయండి
- సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-కల్లూరు

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత కేసీఆర్ దేనని, నవంబర్ 1న జరిగే సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు. నవంబర్ ఒకటో తేదీన జరిగే బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సండ్ర మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఆరు గ్యారెంటీలును ఇప్పటికే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ అమలు చేస్తున్నారన్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఎందుకు ఈ పథకాల అమలు చేయటం లేదని ప్రశ్నించారు. సీఎంగా కేసీఆర్ రెండుసార్లు బాధ్యతలు చేపట్టి ప్రజల అవసరాలను గుర్తించి వారి అవసరాల మేరకే సంక్షేమ పథకాలు చేపట్టటం అది ఒక బీఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందన్నారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రప్పించిన ఘనత కేసిఆర్దే.. ఎస్ఆర్ఎస్పీ కాల్వ ద్వారా తొర్రూరు

▸ మిగతా 3లో...

ఇక్కడ 4 గంటల వరకే..

- సమస్యాత్మక నియోజక వర్గాల గుర్తింపు...
- రాష్ట్రంలోని 13, జిల్లాలో 5 నియోజక వర్గాలు
- ఉదయం 7 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్

నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రలో సమస్యాత్మక నియోజక వర్గాలను గుర్తించింది. నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకానున్నది. ఈ సందర్భంగా 5 రాష్ట్రాల సీఈవోలతో సీఇసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్లో సీఈవో వికాస్రాజ్ శాంతి భద్రతల, పర్యవేక్షణ తదితర అంశాలపై చర్చించనున్నారు. సమస్యాత్మక నియోజకవర్గాల్లో గంట ముందుగానే పోలింగ్ ముగియనుంది. తెలంగాణ రాష్ట్రంలోని 13 నియోజక వర్గాలలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. తెలంగాణలోని సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్,

▸ మిగతా 3లో...



పోలీసు తనిఖీల్లో రూ.9.60 లక్షలు పట్టివేత

నవతెలంగాణ - గుండాల

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గుండాల పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా ఓ వ్యాపారి నుంచి రూ.9లక్షల 60వేలు పట్టుకున్నట్లు ఎస్సై కిన్నెర రాజశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. ఇల్లందు గుండాల మార్గం మధ్యలోని యాపలగడ్డ గ్రామం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి బైక్ ను తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ నగదును సీజ్ చేసి ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులకు అప్పగించామని తెలిపారు. అన్ని ఆధారాలు ఉన్నట్లయితే ఆ నగదును తిరిగి అప్పగిస్తామని అన్నారు. ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మద్యం తరలించి డ్రైవ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఫ్లైయింగ్ స్క్వాడ్ వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ప్రాజెక్టు వర్కులు దోహదం

- పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

విద్యార్థుల అభివృద్ధికి ప్రాజెక్టు వర్కులు ఎంతో దోహదపడతాయని మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని స్థానిక మమత హస్పిటల్ రోడ్లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో సీబీఎస్, బ్రాంచ్ యస్-బ్యాచ్ విభాగంలో చదువుతున్న సాయి లోకేష్ ప్రోగ్రాంలో భాగంగా దసరా సెలవులు ప్రాజెక్టును చక్కగా చేసి పువ్వాడ అజయ్ కుమార్కి అందజేశారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాజెక్టులు విద్యార్థుల్లో మానసిక ఆభ్యున్నతికి



ఉపయోగపడతాయని అభివర్ణించారు. శ్రీచైతన్య పాఠశాలలో ఉన్న యస్-బ్యాచ్ గురించి యస్ బ్యాచ్ కరిక్యులమ్ ద్వారా విద్యార్థుల సివిల్ సర్వెంట్ కలిసి ఏవిధంగా సాకారం చేసుకోవచ్చో విద్యార్థి లోకేష్ను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ.. సివిల్ సర్వెంట్గా ఒక ఐఏఎస్ లేదా ఐపీఎస్లుగా అవ్వలనే విద్యార్థుల కలలను శ్రీచైతన్య యస్-బ్యాచ్ ద్వారా సాదించవచ్చని అన్నారు.

▸ మిగతా 3లో...

వైరా బరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి

- ప్రజా సమస్యలే ఎజెండాగా ప్రచారం
- సీపీఐ(ఎం) నేత భూక్య వీరభద్రం

నవతెలంగాణ-కారేపల్లి

పొత్తుపై కాంగ్రెస్ తేల్చక పోవటంతో సీపీఐ(ఎం) స్వతంత్రంగా, వామపక్షాలు, భావ సారూప్యత గల పార్టీల మద్దతుతో వైరాతో పాటు రాష్టంలోని బలం ఉన్న స్థానంలో పోటీకి సన్నద్ధం చేస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం తెలిపారు. సోమవారం కారేపల్లి మండలం ఎర్రబోడులో మండల స్థాయి విస్తృతస్థాయి

▸ మిగతా 3లో...





మాయ మటలు విని మోసపోవద్దు

- బీఆర్ఎస్తోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి
- పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్రెడ్డి

4లో...

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక

2

ఖమ్మం

మంగళవారం | అక్టోబర్ 31 2023 | www.navatelangana.com

ఇనుపలూరి నాగయ్య మృతి తీరనిలోటు

నవతెలంగాణ-తల్లాడ



కుర్నవల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) శాఖ సభ్యుడు ఇనుపలూరి నాగయ్య (60) సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల భారతి, తల్లాడ మండల ఇన్చార్జ్ మాదినేని రమేష్‌లు నాగయ్య మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా, కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా ఆఖరి శ్వాస వరకు పార్టీ అభివృద్ధి కోసం పని చేశారని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, శీలం పకీరమ్మ, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, ఏలూరు రాంరెడ్డి, జనార్ధన్, కట్ట జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పొంగులేటి పరామర్శ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



మండల పరిధిలోని పెద్దతండా, నాయుడుపేట, జలగంనగర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న పలు బాధిత కుటుంబాల వారిని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్, హరి, కిషోర్, శ్రీనివాసరావు, మోసీన్, బోడా కిషన్, మల్లయ్య, సంగయ్య, నరేందర్, జగదీశ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 200 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 8వ డివిజన్ కార్పొరేటర్ లకావాత్ సైదులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గొడుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్‌కు 200 కుటుంబాలు మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 7వ డివిజన్లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వత శ్రీను ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు . ఈసందర్భంగా మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కావూరి శ్రీనివాసరావుని కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, ఏలూరి శ్రీనివాసరావు, తమ్మినేని వెంకటేశ్వరరావు, స్థానిక సీపీఐ నాయకులు సుంకర వెంకటేశ్వర్లు, కొప్పెర లక్ష్మి నారాయణ, మామిడాల పుల్లయ్య, నాచుబోయిన నరేష్, చక్కల శ్రీను, లింగనబోయిన వెంకటేశ్వర్లు, లింగబబోయిన నర్సింహారావు పాల్గొన్నారు.

తుమ్మల నరం లేని నాలుకలా మాట్లాడుతున్నాడు

ఆత్మీయ సమావేశంలో పువ్వాడ

నవతెలంగాణ- ఖమ్మం

ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నాపై పనికట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, నరంలేని నాలుక లాగే మాట్లాడుతున్నారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. సోమవారం ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తను ఒక్కడే బాగు పడాలనే మనస్తత్వం కలవాడని, నేను చేసిన అభివృద్ధి కూడా అతనే చేసినట్లు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డాక్టర్ భాగం కిషన్‌రావు, డాక్టర్ చైతన్య, డాక్టర్ సీతారాం, డాక్టర్ నవీన్, డాక్టర్ అనూష, డాక్టర్ ఆలురి వంశీ, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నవతెలంగాణ-ఎర్రుపాలెం

ఇటీవల గత కొంత కాలం క్రితం మండల కేంద్రమైన ఎర్రుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు విధులు నిర్వర్తిస్తూ రేమిడిచర్ల గ్రామానికి చెందిన నాగిరెడ్డి నాగేశ్వరరావు మృతి చెందారు. సహకార సంఘం నుంచి రావలసిన బెనిఫిట్స్ కింద మృతుడు నాగేశ్వరరావు భార్య నాగిరెడ్డి వెంకట నర్సమ్మకు 5,47,152 /- రూపాయల చెక్కును జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎర్రుపాలెం బ్రాంచ్ నందు సహకార సంఘం అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ మగినం వీరభద్రరావు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో రామిశెట్టి ఏసుబాబు, బ్రాంచి సూపర్వైజర్ చీరాల మహేష్ బాబు, బ్యాంక్ సిబ్బంది, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పలువురు ప్రముఖులను కలిసిన పువ్వాడ

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరానికి చెందిన పలువురు పుర ప్రముఖులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో రేఖల భాస్కర్ కుటుంబం, సీనియర్ నాయకుడు జహీర్ అలీ, మందడపు బ్రహ్మ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి బిఆర్ఎస్ పార్టీకి తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టూ టౌన్ ఇంఛార్జి కాటా సత్యనారాయణ బాబ్జీ, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, గుర్రం తిరుమల రావు, దేవత అనిల్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, బుడిగం శ్రీనివాస్, నాగండ్ల కోటి, పాలెపు రమణ, కణతాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోరుకు సిద్ధంగా ఉండాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ - బోనకల్



మధిర ఎన్నికల పోరుకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో పార్టీ మండల స్థాయి విస్తృత అత్యవసర సమావేశం మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, సిపిఎం అడిగిన మిర్యాలగూడ, వైరా నియోజకవర్గాలు ఇస్తే కాంగ్రెస్ తో పొత్తు ఉంటుందని లేకపోతే సిపిఎం మధిరలో ఒంటరిగా పోటీ చేస్తుంది అన్నారు. అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ తో పొత్తు కుదరకపోతే ఈనెల 6వ తేదీన సిపిఎం అభ్యర్థి మధిరలో నామినేషన్ వేస్తారని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాడు నాగేశ్వరరావు, నాయకులు గుగులోతు పంతు, తుళ్లూరు రమేష్, చిట్టి మోదు నాగేశ్వరరావు, కిలారి సురేష్, దొప్ప కొరివి వీరభద్రం, జొన్నలగడ్డ సునీత, మందడపు శ్రీనివాసరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బంధం శ్రీనివాసరావు, గుడ్డురి వెంకట నరసయ్య, బిల్లా విశ్వనాథం, నిమ్మ తోట ఖాన తదితరులు పాల్గొన్నారు.

చింతకాని : నవంబర్ 6న మధిర అసెంబ్లీ నియోజకవర్గంలో సిపిఐ(ఎం) పార్టీ నామినేషన్ దాఖలు చేయనుందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు సోమవారం చింతకాని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యాల యంలో జరిగిన పార్టీ మండల కమ్యూనిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండా నీడలో రావాలని కోరారు. దేశాన్ని, ప్రజలను మోసం చేస్తున్న మతోన్మాద బీజేపీ, దాని మిత్రపక్ష పార్టీలను ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యమన్నారు. సమావేశంలో పార్టీ మధిర డివిజన్ కన్వీనర్ చింతలచేర్వు కోటేశ్వరరావు,మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులువత్సవాయి జానకిరాములు, నన్నక కృష్ణమూర్తి, రాచబంటి రాము, గడ్డం రమణ, కాటబత్తిని వీరబాబు, దెశబోయిన ఉపేందర్, పంగా గోపయ్య, కిరణ్ బాబు, వాకా సీతారామిరెడ్డి, గడ్డం కోటేశ్వరరావు, ఉప్పెల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం

సొంత ఆస్తులు పెంచుకోవడం తప్ప ఈ ప్రభుత్వానికి ఎలాంటి అవసరం లేదని, ప్రైవేట్ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. సోమవారం ఖమ్మంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజీ చైర్మన్ కోట అప్పిరెడ్డి, డైరెక్టర్ ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అటకెక్కించి ప్రైవేట్ విద్యా సంస్థల యామాన్యాల పొట్టగొడుతున్నారన్నారు. ఇలాంటి వ్యవస్థను మార్చకపోతే భవిష్యత్ తరాలు నష్టపోయే పరిస్థితి దాపురించే ప్రమాదం ఉందని అన్నారు. అలాగే మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అయిదు లక్షల కోట్ల రూపాయలతో అప్పుల్లో నెట్టారని, ఈ పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం ఈ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. ఖమ్మంలో ఒక ప్రజా ప్రతినిధి బెదిరింపు రాజకీయాలు చేస్తున్నాడని, ఇక చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. సమ్మేళనంలో ప్రముఖ విద్యా సంస్థల అధిపతి మువ్వా శ్రీనివాస్, వీరారెడ్డి, కాటేపల్లి నవీన్, ఐ.వి రమణ రావు కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యంను ప్రజలు సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-కామేపల్లి

ప్రభుత్వ వైద్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కామేపల్లి మండల ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష తెలిపారు. సోమవారం సీజనల్ వ్యాధుల పట్ల నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. వచ్చే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు ఆవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ దూప్ సింగ్, ఉమామహేశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వైరా టికెట్ కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలి'

నవతెలంగాణ-కొణిజర్ల

వైరా టికెట్ కాంగ్రెస్ పార్టీ కే కేటాయించాలని ఆ పార్టీ మండల ఉపాధ్యాక్షుడు, సీనియర్ నాయకుడు షేక్ మస్తాన్ అన్నారు. మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బాణోత్ క్రిష్ణ, వాంకుడొత్ అనిల్, అజ్మీరా, వీరన్న, గరికపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు నందిని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 డివిజన్‌లో సోమవారం కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మల్లు భట్టి విక్రమార్కకి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ, మండలంలో వివిధ హోదాలలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొత్తు కుదరకపోతే సత్తుపల్లిలో పోటీకి సిద్ధం

సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మాచర్ల భారతి

నవతెలంగాణ- తల్లాడ



కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదరకపోతే సత్తుపల్లి అసెంబ్లీ స్థానం నుండి సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మాచర్ల భారతి అన్నారు. స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో పార్టీ మండల కమిటీ సభ్యుల శాఖ, కార్యదర్శుల సమావేశం నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాచర్ల భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు ఇప్పటివరకు ఖరారు కాలేదన్నారు. పొత్తు లేకుంటే పోటీపై మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తల్లాడ మండల ఇంచార్జ్ మాదినేని రమేష్, మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, మాజీ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, చల్లా నాగేశ్వరరావు, శీలం పకీరమ్మ, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, కళ్యాణ్ నాగేశ్వరరావు, పారసాని వెంకటయ్య, పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ 4 గంటల వరకే..

మొదటి పేజీ తరువాయి

మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజక నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. మిగిలిన చోట ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో 13 నియోజక వర్గాలు ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5 నియోజక వర్గాలు ఉన్నాయి. సమస్యాత్మక నియోజకవర్గాలపై పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు.

వైరా బరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి

మొదటి పేజీ తరువాయి

సమావేశం తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పొత్తు ధర్మానికి అనుగుణంగా సీపీఐ(ఎం) సర్దుబాటు ధోరణిలో ఉన్నా కాంగ్రెస్ నేతలు పట్టుదలకు పోతున్నారన్నారు. వైరా స్దానం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థి నవంబర్ 9న నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. సీపీఐ(ఎం) గెలుపునకు కార్యకర్తలు క్షేత్రస్ధాయిలో ప్రచారం రంగంలో దిగాలని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాలతో ప్రజలలో మమైకమైన సీపీఐ(ఎం)కు ప్రజల మద్దతు పుష్కలంగా ఉందన్నారు. బూర్జువా పార్టీలు ప్రచార్భోటాలు తప్ప ప్రజల సమస్యలపై ప్రశ్నించిన, ఉద్యమించిన దాఖలాలు లేవన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలతో సీపీఐ(ఎం) పట్ల ఆదరణ పెరిగిందన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం క్షేత్రస్థాయిలో ప్రచారంను ప్రారంభించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు మెరుగు రమణ, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, దారావత్ సైదులు, దాసరి మల్లయ్య, కరపటి సీతారాములు, కే.ఉమావతి, పండగ కొండయ్య, కల్తి రామచంద్రు, యనమగండ్ల రవి, కుర్సం శ్రీను, ఎండీ.ఇస్మాయిల్, ఎజ్జు రత్నం, మండల వెంకన్న, ముండ్ల ఏకాంబరం, ఎస్‌కే.సైదులు, మన్నెం బ్రహ్మయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ప్రాజెక్టు వర్క్ ఎంతో దోహదం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల డీజీయం చేతన్ మాథుర్, ఆర్ఐ జయప్రకాశ్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టీఎల్ఎస్. శర్మ, రాజ్ కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్, రామకృష్ణరెడ్డి, సురేష్, యస్ బ్యాచ్ ఇన్చార్జ్ రామారావు, బీపీఎల్ ఇన్చార్జ్ రాజశేఖర్‌రెడ్డి, డీన్స్ కేవీఆర్. లక్ష్మణ్‌నారాయణ, నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ఓటేయండి

- సిసిఎస్ ఏసిపీ రవికుమార్

నవతెలంగాణ - బోనకల్

సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం సిసిఎస్ ఏసిపి రవికుమార్ ఓటర్లను కోరారు. బోనకల్, రావినూతల గ్రామాలలో పోలీసులు ఎలక్షన్ లాంగ్ మార్చ్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడానికి పోలీస్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తుందన్నారు. శాంతిభద్రతలకు ఎవరు ఆటంకం కలిగించిన సహించేది లేదన్నారు. ఈ లాంగ్ మార్చ్ లో సీఐ జానోట్ వసంత కుమార్ బోనకల్, మధిర పట్టణ, మధిర రూరల్, ఎర్రుపాలెం ఎస్సైలు సాయికుమార్, రఫీ, సురేష్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మ బలిదానాలతోనే తెలంగాణ వచ్చింది

- **బంగారు తెలంగాణ అంటూ అప్పులపాలు చేశారు**
- **ఆత్మీయ సమ్మేళనం లో జడ్పీ చైర్మన్ కోరం**

నవతెలంగాణ-ఇల్లందు

నిరుద్యోగులు తెలంగాణ వాదుల ఆత్మ బలిదానాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. స్థానిక జెకె ఏరియాలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఇటీవల సోనియాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వార్డుల్లో వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత వ్యూహంలో భాగమైన దళిత బందు, బీసీ బందు, గృహలక్ష్మి తదితర అంశాలతో ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నారో ప్రజల్లో అవగాహన తీసుకురావాలని, ఎలాగైనా మూడోసారి గద్దెనెక్కటానికి చేస్తున్న కుట్రలు కుయుత్కులను పసిగడుతూ రానున్న ఎన్నికల్లో ఇల్లందు గడ్డపై ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు శంకర్, ఐఎన్టియూసీ నాయకులు జగన్నాథం, మహబూబ్, ఉపాధ్యక్షులు హైజాక్,జెట్టి కిషోర్, సయ్యద్ మియా, మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, నాయకులు జీవీ భద్రం, నంద కిషోర్, వెంకట నారాయణ, చిన్న శ్రీను పాల్గొన్నారు.



బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మడకం ప్రసాద్

- **ప్రకటించిన ఆ పార్టీ అధినేత ఆర్ఎస్పీ**

నవతెలంగాణ - అశ్వారావుపేట

బహుజన సమాజ్ పార్టీ అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలంలోని నందిపాడుకు చెందిన మడకం ప్రసాద్‌ను ఎంపిక చేసారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ రెండో విడత అభ్యర్ధుల జాబితాను సోమవారం ప్రకటించారు.



పేరు : మడకం ప్రసాద్
తండ్రి : ముత్యాలు
గ్రామం : నందిపాడు
జన్మ తేదీ : 20/01/1979
చదువు : బి.ఎ

రాజకీయ ప్రస్థానం భారత కమ్యూనిస్ట్ పార్టీ(మార్కిస్ట్) ప్రారంభం అయింది. 1998 లో తెలుగుదేశం పార్టీ లో చేరారు. 2018 లో తెలంగాణ జన సమితి నుంచి నామినేషన్ దాఖలు చేసారు. 2022 సంవత్సరంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు.

అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ - గుండాల

భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం విప్లవోద్యమంలో అమరులైన అమరుల ఆశయాలను కొనసాగిస్తూ నవంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు గుండాల మండల పరిధిలోని గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు ఘనంగా నిర్వహించాలని, వాటిని ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గుండాల మండల కార్యదర్శి అరేం నరేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లో లక్షలాది ఎకరాల పోడు భూములు కొట్టించి పేద ప్రజల బతుకులలో వెలుగులు నింపారని కొనియాడారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి- టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలని, కమ్యూనిస్టు విప్లవ పార్టీలు, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు పర్శక రవి, బచ్చల సారన్న, పెండేకట్ల పెంటన్న, గుండాల ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, బానోతులాలు, ఎస్‌కే అజ్గర్, పాయం యల్లన్న పాల్గొన్నారు.

4న రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం

- **బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదుల పిలుపు**

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

నవంబర్ 4వ తేదీన హైదరాబాదులోని జలవిహార్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో ఖమ్మం జిల్లా న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు బిచ్చల తిరుమల రావు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. నవంబర్ 4వ తేదీన జరిగే న్యాయవాదుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, బోయిన్పల్లి వినోద్ కుమార్, కాలేరు వెంకటేష్ తదితర ముఖ్య నాయకులు హాజరవుతారని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మేకల సుగుణ రావు, లక్ష్మీనారాయణ సుదర్శన్, ముక్తేశ్వరరావు, చందు, తన్నీరు వెంకట రామారావు, చంద్రశేఖర్ గుప్తా, ఆనంద్, అమీర్ ఖాన్, పిడతల రామ్మూర్తి, దుర్గ, మణిమాల, చింతల వెంకటేశ్వర్లు, లింగయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి బార్ సంతాపం

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

ఖమ్మం పట్టణంనకు చెందిన సీనియర్ న్యాయవాది టి.వి.సాంబశివరావు (76) ఆదివారం ఉదయం హైదరాబాద్ లో మరణించారు. సాంబశివరావు 1974లో న్యాయవాదిగా ఖమ్మం బార్ అసోసియేషన్ లో పేరు నమోదు చేసుకొని సీనియర్ న్యాయవాది అయిన కె.వి.క్రిష్ణా రావు దగ్గర జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు. సాంబశివరావు మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణా రావు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాధిరాజు లక్ష్మీ నారాయణ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు న్యాయవాది మృతికి ప్రగాఢ సంతాపని, సానుభూతిని తెలియజేస్తూ, సోమవారం ఖమ్మం కోర్టు లో విధులు బహిష్కరించారు.

కాంగ్రెస్ హామీలు ఆర్భాటాలే

మొదటి పేజీ తరువాయి

వాగు నుండి పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జిల్లాలు రప్పించి ఎడమ కాలవ రెండో జోన్‌కు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పంటలను కాపాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి జలాలను జిల్లాకి రప్పించారన్నారు. ఒకటి రెండు రోజుల్లో కల్లూరుకు గోదావరి జలాలు వస్తాయని పంటలను కాపాడతారని స్పష్టం చేశారు.

మొదటి విడత ఎన్నికల ప్రచారం 6 నాటికీ పూర్తి

ఎన్నికల షెడ్యూల్ వచ్చిన దగ్గర నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగిందని ఇప్పటికే ఐదు మండలాల్లో ప్రచారం పూర్తి కావచ్చునది అన్నారు. రెండో తేదీన కల్లూరు పట్టణంలోని షాపులో యజమాని కలిసి ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, మండల కేంద్రాల్లోని షాపుల్లో సాయంత్రం వేళలో ప్రచారం చేస్తూ పగలు మిగిలిపోయిన గ్రామాల్లో ప్రచారం జరుగుతుందని అన్నారు. లక్ష కుటుంబాలను కలిసి ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని గడపగడపకు వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఓట్లు అడగడం జరిగిందన్నారు. 9వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు బహిరంగ సభలు నిర్వహించినందున శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలతో సత్తుపల్లి పట్నంలో పాదయాత్రతో వెళ్లి నామినేషన్ వేయనున్నట్టు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకటో తేదీ మధ్యాహ్నం ఒకటి ముప్పై నిమిషాలకు కల్లూరులో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభకు హాజరైనటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎస్పి క్రాస్ రోడ్‌లో గల మారుతి నగర్‌లో బహిరంగ సభకు ఏర్పాట్లుతో పాటు హెలీప్యాడ్ కూడా సభకు సమీపంలోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కల్లూరు, తల్లాడ నుండి వచ్చే వాహనాలకు సబ్ రిజిస్టార్ ఆఫీస్ వెనక గల స్థలాన్ని పార్కింగ్ స్థలంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూర్ నుంచి వచ్చే వాహనాలకు సభా స్థలానికి ఎదురుగా ఉన్న స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కింగ్ కూడా సభకు దగ్గరలోనే ఏర్పాటు చేశామన్నారు. సభకు వచ్చిన వారికి ఎండలో ఎలాంటి ఇబ్బంది పడకుండా షామినాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు కూడా సభకు వచ్చిన జనానికి అందజేయటానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బహిరంగ సభ కంటే ముందు మధుప్రియ కళా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసి కట్టా అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలపు రామారావు, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, కీసర వెంకటేశ్వరరెడ్డి, బోబోలు లక్ష్మణరావు, మేకల కృష్ణ, కాటమనే వెంకటేశ్వరరావు, బంక బాబు, నందిగామ ప్రసాద్, ఎస్కే కమిలి, కొరకప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్, పెడకంటి రామకృష్ణ, బొప్పన రామారావు, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి

సీడీపీఓ నిర్మల జ్యోతి

నవతెలంగాణ-చంద్రుగొండ

అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని సీడీపీఓ నిర్మల జ్యోతి అన్నారు. సోమవారం చంద్రుగొండ సెక్టార్ మీటింగ్‌లో ఆమె పాల్గొని సూచనలు చేశారు. అంగన్వాడీ సెంటర్లలో పెరటి తోటలు పెంచాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

మాయ మటలు విని మోసపోవద్దు

- బీఆర్ఎస్‌తోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి
- బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నేలకొండపల్లి

ఎక్కడి వారో ఇక్కడకు వచ్చి చెప్పే మాయ మాటలు విని ప్రజలు మోసపోవద్దని, ఎన్నికల అనంతరం వారు ఎవరికీ కనపడరని బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గువ్వలగూడెం, ఆచర్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగడెం, కోరట్లగూడెం, అమ్మగూడెం గ్రామాలలో ఆయన విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో కందాల ఉపేందర్‌రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ మీ సొంత మనిషిగా మీ సాధక బాధలు వింటూ గత ఐదేళ్లుగా మీకు సేవ చేశానన్నారు. మీ అందరి వద్ద గత ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్ ఏమైనా ఉందా? మీ సమస్యల పరిష్కారం కోసం వారి క్యాంప్ ఆఫీస్‌కి వెళ్లే అవకాశం ఇచ్చారా? గుర్తు చేసుకోవాలన్నారు. ఏనాడు వారు ప్రజల గోడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేను లోకల్ వాడిని కావడం వల్లే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో చెప్పినట్లుగా నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు మంజూరి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు. చెప్పిన మాటలు తూచా తప్పకుండా నిలబెట్టుకునే ఉపేందర్‌రెడ్డికి మళ్లీ మీ అందరికీ సేవా చేసే అవకాశం కల్పిస్తారని, నిండు మనసుతో ఆశీర్వదిస్తారని, మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత కుమారి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, గండు సతీష్, కోటి సైదారెడ్డి, మంకెనపల్లి రాము, బచ్చలకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు లారీలను అడ్డుకున్న సిస్టర్ ఆల్ఫి

- బొగ్గు లారీలతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

నవతెలంగాణ-బోనకల్

బోనకల్ రైల్వే స్టేషన్ నుంచి బొగ్గు డంపింగ్ వలన పిల్లలు ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని మండల కేంద్రంలోని శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫి బొగ్గు లారీలను సోమవారం అడ్డుకున్నారు. బోనకల్ రైల్వే స్టేషన్ నుంచి గత కొన్ని రోజులుగా బొగ్గు డంపింగ్ నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్ నుంచి లారీల ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నిత్యం తరలిస్తున్నారు. రైల్వే స్టేషన్ నుంచి జేసీబీల ద్వారా బొగ్గును లారీలలోకి లోడ్ చేస్తున్నారు. బొగ్గు దుమ్ము దాదాపు కిలోమీటర్ల దూరం పడుతుంది. బొగ్గు డంపింగ్ కేంద్రాలకు అతి సమీపంలో మండల పరిషత్తు కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలికల, బాలుర హాస్టల్స్ ఉన్నాయి. వీటిల్లో దాదాపు 1,000 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. శాంతి నిలయంలో వంద మంది వరకు మానసిక వికలాంగులు ఉన్నారు. ఈ బొగ్గు రవాణా వలన లేచిన దుమ్ము హాస్టల్లోకి వచ్చి పడుతుంది. దీంతో అనేకమంది పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. అయితే గత ఐదు ఆరు నెలల క్రితం అఖిలపక్షం ఆధ్వర్యంలో బొగ్గు లారీల రవాణాను అడ్డుకున్నారు. దీంతో ఆరు నెలల క్రితం బొగ్గు రవాణా నిలిపివేశారు. మరల వారం రోజుల నుంచి బొగ్గు డంపింగ్ ప్రారంభించారు. గతంలో అనేక మంది పిల్లలు అనారోగ్యం పాలు కావడంతో శాంతి నిలయంలోని మానసిక వికలాంగులను ఆసుపత్రిలో చూపించారు. అదేవిధంగా విద్యార్థులు కూడా ఆసుపత్రి పాలయ్యారు. దీంతో స్పందించిన సిస్టర్ ఆల్ఫి బోనకల్లు రైల్వే స్టేషన్ నుంచి వెంటనే బొగ్గు రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బొగ్గు లారీలకు స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో అడ్డుగా కూర్చుంది. దీంతో లారీలు నిలిచిపోయాయి. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు గుగులోతు పంతు సిస్టర్ ఆల్ఫీకు మద్దతుగా వచ్చారు. బొగ్గు కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. మంగళవారం బోనకల్లు వస్తానని అక్కడ మాట్లాడదామని బొగ్గు కాంట్రాక్టర్ దొండపాటి నాగేశ్వరరావుకి హామీ ఇచ్చారు. సోమవారం వరకు బొగ్గు లారీలను పంపించాలని ఆయన కోరారు. అందుకు సిస్టర్ ఆల్ఫి తిరస్కరించింది. సోమవారం నుంచే బొగ్గు లారీలను నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేసింది. సాయంత్రం వరకు ఆమె ఆందోళన కొనసాగించారు.





బీబీయూ పూర్వ విద్యార్థికి జపాన్ ఆహ్వానం

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండలంలోని బాలభారతి విద్యాలయానికి చెందిన పూర్వ విద్యార్థి తాళ్లూరి ఉదయ్ కిరణ్‌కు జపాన్ దేశం నుండి ఆహ్వానం అందింది. చిల్లి బ్యాగ్ ఫిల్లింగ్ ప్రాజెక్ట్ ద్వారా జాతీయస్థాయిలో ఇన్స్‌పైర్ మనాకి అవార్డు పొందిన విషయం విధితమే. గవర్నమెంట్ ఆఫ్ జపాన్ వారి నుండి సకురా సైన్స్ హై స్కూల్ ప్రోగ్రాం ద్వారా వారి దేశాన్ని సందర్శించే అవకాశం కల్పించింది. నవంబర్ 5 నుండి 11 వరకు వారం రోజులు నిర్వహించే సైన్స్ హై స్కూల్ ప్రోగ్రాంలో పాల్గొంటున్నారు. నవంబర్ ఐదు నుండి 11వ తేదీ వరకు అక్కడే నూతన సాంకేతికతను దగ్గర నుంచి తెలుసుకునే అవకాశం కల్పించారు. ఉదయ్ కిరణ్ చిన్నతనం నుండి సైన్స్ అండ్ టెక్నాలజీ చదువు పై శ్రద్ధ చూపించేవాడని ఉపాధ్యాయులు తెలిపారు. బాల భారతి విద్యాలయంలో పదవ తరగతిలో 10/10 జిపిఏ సాధించాడు. హై స్కూల్ ప్రోగ్రాం ద్వారా ఉదయ్‌కిరణ్ అవకాశం రావడం పట్ల కేఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ టి.రామారావు, ఉపాధ్యాయులు ఉదయ్ కిరణ్‌ను అభినందించారు.



కల్లూరు వాసయ్య ఆదర్శ కమ్యూనిస్టు

ఐలూ నాయకులు కొల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

నేటి సమాజంలో ఎందరో నాయకులు వివిధ పార్టీలలో పదవులు చేపట్టి కనుమరుగవుతారు కానీ కమ్యూనిస్టు భావాలతో పార్టీలో పనిచేసిన వారు మనిషి మరణించినంతరం కూడా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉండిపోతారని అని ఐలూ ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ప్రజాపంథా గ్రామ కార్యదర్శి పులుగుజ్జు వెంకటస్వామి అధ్యకతన పిండిప్రోలు గ్రామానికి చెందిన కల్లూరు వాసయ్య మూడవ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్లూరు వాసయ్య మొదటి నుండి కమ్యూనిస్టు పార్టీ పట్ల అంకిత భావంతో పని చేశారని అలాంటి వ్యక్తుల చరిత్ర భావితరాలకు అవసరమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వాసయ్య పెద్ద కుమారుడు శరత్ కుమార్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, ప్రజా పంథా మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు, కమ్మకోమటి నాగేశ్వరావు సిపిఎం గ్రామ కార్యదర్శి పప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేతినేని లక్ష్మి మృతికి తమ్మినేని నివాళి

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో చిరుమర్రి గ్రామంలో సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు కేతినేని లక్ష్మీ (68) అనారోగ్యంతో మతి చెందారు. సోమవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం లక్ష్మీ మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మతరాలు లక్ష్మి తమ్ముడు బండి రమేష్‌తో మాట్లాడి ఆమె మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మి మతికి సంతాపన్న వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు బండి రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, ఎంపిటిసి సభ్యురాలు కోలేటి అరుణ, మండల నాయకులు మందరపు వెంకన్న, పద్మ, టిఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, గ్రామశాఖ కార్యదర్శి సామినేని రామారావు, గ్రామ నాయకులు కర్రం గురవయ్య, బండి శేఖర్, సామినేని రాంబాబు, చావగాని మాధవరావు, మోర రామకృష్ణ, లక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం చలో ఢిల్లీ

- వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు

నవతెలంగాణ-పెనుబల్లి



దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం డిసెంబర్ 4న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామాలు ఒసేయ్ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాజిరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నాయని, రాజ్యాంగ హక్కుల సాధన కోసం పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారాలు మోపుతున్న పాలకులకు జరగనున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఉపాధి హామీ పథకం కోసం రెండు లక్షల కోట్లు నిధులు బడ్జెట్లో కేటాయించడానికి అంగీకరించని ప్రభుత్వం 12 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడిదారులకు మాఫీ ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధి హామీ పనిచేసిన కూలీలకు నాలుగు నెలలుగా బకాయిలు ఇవ్వకుండా ఆ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టానికి నిధులను కేటాయించి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు కండే సత్యం, నాగమణి, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి, కుక్క శీను, గుంజ వెంకటేశ్వరరావు, మాధవాచారి, తడికమళ్ళ సునీత, నీలమ్మ, నాగేశ్వరి, అలివేలు, చిల్లు ముంత సీతారాములు, మంచాల రమణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం ఖమ్మ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39 వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలకుర్తి వెంకన్న (బాబు) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కమర్థపు మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, షేక్. ఇమామ్, మడూరి సైదారావు, షేక్ జానీ మియా, ఆనంద్, వడ్డెబోయిన శ్రీనివాసరావు, చిలుకోడు శ్రీనివాస్, గౌస్ పాషా, షేక్. అక్బర్, ఫయాజ్, రంజాన్, నవాజ్, చంటి, తాజుద్దీన్, మియాబాయ్ తదితరులు పాల్గొన్నారు.



6న మధిరలో సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్

- సీపీఐ(ఎం) మధిర మండల కార్యదర్శి మందా సైదులు

నవతెలంగాణ-మధిర

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుండి సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ నామినేషన్ వేయనున్నట్లు సీపీఐ(ఎం) మధిర మండల కార్యదర్శి మందా సైదులు తెలిపారు. సోమవారం బోడేపూడి భవన్ కార్యాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు నామినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు మద్దాల ప్రభాకర్, ఓట్ల శంకర్‌రావు, నాయుడు శ్రీరాములు, వడ్రాణపు మధు, సంపసాల గోపాలరావు, కుక్క మోహన్‌రావు, కళావతి వాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కరువు మండలంగా దుమ్ముగూడెంని ప్రకటించాలి

- ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి
- సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా

నవతెలంగాణ-దుమ్ముగూడెం



గత నెల రోజులుగా వర్షాలు పడకపోవడంతో రైతులు వేసిన వరి, పత్తి చేలు నెర్రెలు బాసాయని రైతులు వేసిన పంటచేలు చేతికి వచ్చే దారి కానరావడం లేదని, వెంటనే దుమ్ముగూడెం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, ఎండిపోయిన పంట చేలకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో సింగవరం పంచాయతీలోని నాగారం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చా, నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్యలు మాట్లాడుతూ మండలంలో వేల ఎకరాలు పత్తి చేలు, వరి పంటలు గత నెల రోజులుగా వానలు ముఖం చాటేయడంతో ఎండు ముఖం పట్టాయని అన్నారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.50వేలు అందజేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాధారంపై ఆధారపడిన రైతులు వర్షాలు లేక పంటలు ఎండిపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికి ఎకరానికి రూ.25 వేల నుండి 60 వేల వరకు పెట్టుబడి పెట్టి రైతులు ఇబ్బంది పడుతున్నారని నష్టపోతున్న రైతులను ఆదుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని అన్నారు. తూరుబాక, మారేడుబాక, డి.కొత్తగూడెం, సింగవరం పంచాయతీల వరకు తాలిపేరు ఎడమ కాలువ ఉన్నప్పటికీ నీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోవాలని కోరారు.

ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన వారిలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ, ఎర్రం మల్లారెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక రైతులు వేల్పుల పంచమరావు, నిమ్మల మధు, ముర్రం వెంకటేశ్వర్లు, గోవిందు, వేల్పుల సింగయ్య, కాక కామయ్య, ముత్యాలరావు, నాగిరెడ్డి, పూనెం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి వితరణ

- లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

విశ్రాంత ఉద్యోగుల భవనం నందు నిర్వహించిన గెట్ టుగెదర్ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణ ప్రేమికులు హరితోత్సవ రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహిత హరిత మిత్ర డా.గోళ్ళ భూపతి రావు తన సేవా కార్యక్రమంలో భాగంగా రూ.10000 విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం అధ్యక్షులు భూషణ్ రావుకు అందజేశారు. అంతే కాకుండా గోళ్ళ భూపతి రావు, దుర్గా ప్రసాద్, అజీమ్, రఫీ, భూషణ్ రావులు కలసి రూ.25000 విలువ కల ఇన్వెర్టర్‌ను పెన్షన్ భవన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, విశ్రాంత ఉద్యోగులు దుర్గా ప్రసాద్, గోళ్ళ భూపతి రావు సేవలను కొనియాడారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఇటువంటి సేవాగుణం గల వ్యక్తులు భద్రాచలంలో ఉండటం మన అదృష్టమన్నారు. భవిష్యత్‌లో వీరు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదు కోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, హనుమంత రావు, శేఖర్, రఫీ, ఎంఆర్ఓ కృష్ణ, తులసిదాస్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



అవినీతి...అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకూడదు

- సింగరేణి డైరెక్టర్స్ పిలుపు
- సింగరేణిలో 'విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు

నవతెలంగాణ-కొత్తగూడెం

సమాజంలో తమ చుట్టు పక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి అట్టి వాటిని మొగ్గదశలోనే అరికట్టే విధంగా సంస్థకు సహకరించాలని సింగరేణి డైరెక్టర్స్ అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సింగరేణి సంస్థ చైర్మెన్ అండ్ డైరక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్ మెంట్స్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుదని సింగరేణి డైరెక్టర్స్ స్పష్టం చేశారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమాలను సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పిఅండ్‌పి) జి.వెంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. "అవినీతిని తిరస్కరించండి-దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి" అనే నివాదం ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని తెలిపారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ జి.రాజేందర్ రెడ్డి సమగ్రతా ప్రతిజ్ఞను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమములో సింగరేణి జిఎం (సిపిపి) జక్కం రమేష్, జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య, జిఎం విజిలెన్స్ (ఈఅండ్ఎం) కె.ప్రసాద రావు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అభ్యర్థుల బ్యాంకు ఖాతాను జాప్యం చేయొద్దు

- 10 లక్షలకు మించి లావాదేవులపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుండి లావాదేవుని నిర్వహించాల్సి ఉన్నందున బ్యాంకు అధికారులు జాప్యం చేయకుండా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయపు మినీ సమావేశపు హాల్లో ప్రత్యేక బ్యాంకు ఖాతాల ప్రారంభించుట, నగదు లావాదేవీలు నిర్వాహన తదితర అంశాలపై ఆదాయపు పనులు బ్యాంకు కంట్రోలింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనలు మేరకు బ్యాంకు లావాదేవులపై ప్రతిష్టాత్మకంగా ఉంటుందని చెప్పారు. ఏటీఎంలకు గాని ఇతర బ్రాంచ్లకు కానీ నగదు రవాణా చేసేందుకు సి విజిల్ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఒక బ్యాంకు ఖాతా నుండి పెద్ద మొత్తంలో నగదు లావాదేవుల నిర్మాణ పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పది లక్షలకు మించి జరిగే లావాదేవులపై ఆదాయపన్ను శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. లక్ష కంటే ఎక్కువ జమ చేసినా లేదా నగదు బదిలీ చేసి ఖాతాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు నామినేషన్‌లో పేర్కొన్న కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలపై కూడా ప్రత్యేకంగా ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు ఎన్.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్డిఎం రామ్రెడ్డి, ఆదాయపన్ను శాఖ నోడల్ అధికారి సింధు, అన్ని బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ నగదు మద్యం సమగ్ర నివేదికలు ఇవ్వాలి

సీజ్ చేయబడిన నగదు మద్యం తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులు సమగ్ర నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఫ్లేయింగ్ స్కాట్ టీంలు పట్టుకుని నగదు తక్షణమే రసీదు అందజేసి గ్రీవాన్స్ కమిటీని ఏ విధంగా సంప్రదించాలో అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలో 756 బెల్ట్ షాపులను మూసేసినట్లుగా చెప్పారు. పట్టుకున్న నగదు, ఆభరణాలు, మద్యం తదితర వస్తువుల వివరాలు ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ సిస్టంలో ఆన్లైన్ చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్పీ వినీత్, నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రాంబాబు, సీజర్స్ కమిటీ మధుసూదన్ రాజు, ఎన్.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు నియోజక అధికారులు శిరీష, మంగీలాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుకు నేడు లాస్ట్ డేట్

నవతెలంగాణ-పినపాక



ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు నేడు చివరి అవకాశమని, 18 ఏండ్లు నిండిన వారు అక్టోబర్ 31 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు https://voters.eci.gov.inలోకి వెళ్లి ఓటర్ల నమోదు, ఓటు బదిలీ, వివరాల దిద్దుబాటు తదితర సేవలు పొందవచ్చని తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్లో ఓట్ హెల్ప్ లైన్ అనే యాప్ నుంచి కూడా నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

లేదంటే స్థానిక అధికారి, ఓటరు నమోదు అధికారిని కలిసి దరఖాస్తు ఫారాన్ని నింపి అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రచారంలో తెల్లం కారు జోరు

- చేరికలపైన ప్రత్యేక దృష్టి పెట్టిన బీఆర్ఎస్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ఎన్నికల్లో ఓటమిని గుణపాటాలుగా తీసుకొని వ్యూహాత్మకంగా ప్రచారంలో ముందుంటున్నారు. అన్ని పార్టీల కంటే ముందుగానే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్ని ప్రకటించిన నేపథ్యంలో దానికి అనుకూలంగా మార్చుకునేందుకు ముందు నుండే విస్తృతంగా ఏజెన్సీలోని మండలాల లో పర్యటనలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో ప్రజలు అందుబాటులో ఉండే సమయంలోనే ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి బాధ్యత లో ఉన్న తాత మధు సైతం నియోజకవర్గ కేంద్రాల్లోనే ఉంటూ పార్టీలో ఎక్కడ అసంతృత్తులు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రధానంగా ప్రత్యర్థి పార్టీలలో ఉన్న అసమ్మతి నేతల పైన దృష్టి పెట్టి వారిని పార్టీలో చేర్చు కుంటూ రాజకీయ బలాన్ని చాటుతున్నారు. వెంకట్రావు అభ్యర్థిని మొదట్లో వ్యతిరేకించిన నాయ కులు సైతం తప్పని పరిస్థితిలో తెల్లం వెంట నడవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నారు.

ఇప్పటికే అన్ని మండలాలలో కీలక నేతలను కలుసు కుంటూ ఒక దఫా ప్రచారాన్ని ముగించిన బీఆర్ ఎస్ శ్రేణులు ప్రచార రథాలను సైతం సిద్ధం చేసి ప్రతి మండలానికి ఐదు చొప్పున సోమవారం మండల కేంద్రాలలో పూజలు నిర్వహించి ప్రార ంభించారు. మరోపక్క కాంగ్రెస్ పార్టీ సైతం మొదటి అభ్యర్థుల జాబితాలోనే పోదెం వీరయ్య పేరును ప్రకటించినప్పటికీ ఆ స్థాయిలో ఆ పార్టీ ప్రచారం చేయటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి.



వామపక్ష అభ్యర్థులు పోటీ చేస్తే మారనున్న సమీకరణలు

ఎన్నికల పొత్తుల భాగంగా కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలకు మధ్య జరుగుతున్న చర్చలు విఫలం అయితే వామపక్ష పార్టీ అభ్యర్థులు బరిలో నిలిస్తే భద్రాచలంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారనున్నాయి. ఏజెన్సీ గ్రామాలలో బలమైన రాజకీయ శక్తిగా ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీలు ఎన్నికల ప్రచారంలో విభిన్న పద్ధతులలో దూసుకుపోయే అవకాశం లేకపోలేదు. మారుమూల గ్రామాలలో సైతం కార్యకర్తలు కలిగిన కమ్యూనిస్టు పార్టీలు గతంలో ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రచారస్త్రాలుగా మలుచుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భద్రాచలం ఎన్నికల ఫలితాలు కమ్యూనిస్టు పార్టీలు తీసుకునే నిర్ణయం పైనే ఆధారపడి ఉంటాయని స్పష్టమవుతుంది.

శీలం సురేష్ మృతికి సీపీఐ(ఎం) సంతాపం



నవతెలంగాణ-ఇల్లందు

సీపీఐ(ఎం) మండల సీనియర్ నేత శీలం వెంకయ్య ద్వితీయ కుమారుడు సిటీ కేబుల్ నిర్వాహకుడు సురేష్ గుండెపోటుతో మరణించారు. ఆయన మరణ వార్త తెలియ గానే పార్టీ ప్రతినిధి బృందం వారి ఇంటి వద్దకు చేరుకొని మృతుడి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్, మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్, ఆలేటి సంధ్య, మాదారపు వేంకటేశ్వర్లు, కోరం ముత్యాలు, దర్గయ్య, రాంభరోస్, బాలరాజు, తాళ్లూరి పద్మ, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి

బీఆర్ఎస్ మండలం అధ్యక్షుడు శీలం రమేష్ తమ్ముడు శీలం సురేష్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్‌నాయక్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ జెకె శీను, పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల ఇంచార్జ్ యలమద్ది రవి, ఇల్లందు పట్టణ నాయకులు గిన్నారపు రవి, సోషల్ మీడియా ఇంచార్జ్ గిన్నారపు రాజేష్ పాల్గొన్నారు.

గూడెం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎడవల్లిని ప్రకటించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్



నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రజా నాయకుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎడవల్లి కృష్ణ కేటాయించాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారని, ఆయన చేసిన సేవలకు గాను టికెట్‌ను ఎడవల్లి కృష్ణకు కేటాయించాలని పేర్కొన్నారు. 40 వేల సభ్యత్వాలు చేసి పార్టీ ఇచ్చిన ఏ పిలుపు నైనా అందుకొని కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. తక్షణమే అధిష్టానం కృష్ణను నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు వీడిఏ లెక్కింపులో యాజమాన్య నిర్లక్ష్యం : సీఐటీయూ



నవతెలంగాణ-కొత్తగూడెం

కార్మికులకు 1.8 శాతం పెరుగుదలతో వీడీఏ సెప్టెంబర్ నెల ఒకటవ తేదీ నుండి లెక్కించి అక్టోబరు నెల జీతంలో పెరిగిన వీడీఏ 13.6 శాతంను చెల్లించాలని కానీ పాత వీడీఏ 11.8 శాతంను లెక్కించడం వలన ప్రతీ కార్మికుడు సుమారు రూ.703లు నుండి రూ.2000వేల వరకు నష్టపోయారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కోల్ ఇండియా యాజమాన్యం 15 సెప్టెంబర్ 2023న సర్క్యూలర్ జారీ చేసిందని సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయకుండా అధికారులకు మాత్రం పెరిగిన వీడీఏ పై సర్క్యులర్ విడుదల చేసిందని అన్నారు. అధికారులపై చూపిన శ్రద్ధ కార్మికులకు చెల్లించేదానిలో అశ్రద్ధ వహించడంలో ఆంత ర్యం ఏమిటని ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన నేడు కార్మికులకు తక్కువ వేతనంతో పాటు రిటైర్డ్ కార్మికు లకు వచ్చే రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ (పీఎఫ్ గ్రాట్యుటీ, పెన్షన్ లెక్కింపు) పైన కూడా ప్రభావం పడే అవకాశం ఉన్నందుని వివరిం చారు. యాజమాన్యం తక్షణమే కార్మికులకు గత నెల పెరిగిన వీడీఏ. సర్క్యులర్ జారీ చేసి బకాయి ఉన్న సెప్టెంబర్ నెల నుండి పెరిగిన వీడీఏ 13.6 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

- కుంకుడు చెట్ల గుంపు గ్రామస్తులు

నవతెలంగాణ-మణుగూరు

మా సమస్యలను పరిష్కరించని ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కుంకుడు చెట్ల గుంపు గ్రామస్తులు తెలిపారు. సోమవారం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కుంకుడు చెట్ల గుంపులోని సమస్యలు గత 18 ఏండ్లుగా జీవనాన్ని గడుపుతున్నామన్నారు. అటు మున్సిపాలిటీనా.. గ్రామపంచాయతీనా అనేది అర్థం కాకుండా, 2005 సంవత్సరం నుండి మున్సిపాలిటీ పరిపాలన కొనసాగుతుంద న్నారు. ఎన్నికలు నిర్వహించకుండా, ప్రజలకు గల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును వినియోగించుకోకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2005 నుంచి ఇప్పటివరకు అనేకమార్లు శాసనసభ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాటు చేస్తూ ఎన్నికల నిర్వహిస్తున్నప్పటికీ, మున్సిపా లిటీలో ఎందుకు ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఇది అధికారుల తప్పిదమా..? లేక ప్రజాప్రతినిధుల అసమర్థ పాలననా అని వారు ప్రశ్నించారు. పాలకవర్గం లేక మున్సిపాలిటీలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేయికుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించుటలో ఉన్నటువంటి అవకాశాలనూ ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. ముఖ్యంగా ఎలాంటి ఉపాధి హామీ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు వున్న భూమిని అమ్ముకొని పేదరికంలోనికి ముంచుతున్న మున్సిపాలిటీ వల్ల ఎవరికి లాభమని వారు ప్రశ్నిస్తూ, మున్సిపాలిటీలో 18 ఏండ్లుగా మా బాధలు బాధలు గానే ఉన్నాయని, మా సమస్యలు పరిష్కరించనందున రానున్న అసెంబ్లీ ఎన్నికలను మేము బహిష్కరిస్తున్నామని హెచ్చరించారు. అధికారులు కూడా ఎన్నికల నిర్వహణ కోసం.. ఎలాంటి ఖర్చులు చేయకుండా ప్రజాధనం వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు మా పట్ల పూర్తి వివక్షతగా వున్నారని అన్నారు. శాసనసభ ఎన్నికల పట్ల వున్న శ్రద్ధ...స్థానిక సంస్థల ఎన్నికల మీద ఎందుకు లేదని, తాము ప్రస్తుత ఎన్నికల్లో పాల్గొనాలి అంటే శాసనసభ ఎన్నికలతో పాటు వారి గ్రామాన్ని గ్రామపంచాయతీగా మార్చి, స్థానిక సంస్థల పేరుతో ఎన్నికల ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని గ్రామ పెద్ద గనేబోయిన ముత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలం శంకర్, పూనెం నాగరాజు, పాయం కార్తిక్, గనేబోయిన నాగేశ్వరావు, బోడయ్య, కోండ్రు బాయమ్మ, అక్కమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

- ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెంలో నవంబర్ 5 తేదీన జరిగే బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"ను విజయవంతం చేయడం, వనమాను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించడం, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర కొత్తగూడెంలో ఎమ్మెల్యే వనమాతో కలిసి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. ప్రజా ఆశ్వీరాద సభను దిగ్విజయం చేయడం, వనమా వెంకటేశ్వరరావును గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపించడం, కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంగా కూర్చోబెట్టేందుకు మనమందరం చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేద్దామన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని, బీఆర్ఎస్ కోసం కష్టపడి పనిచేసే వారి వివరాలు తనతో పాటు పార్టీ పెద్దలందరికి ఎప్పటికప్పుడు తెలుస్తుందని, తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, ప్రాధాన్యత ఉంటుందన్నారు. మనమందరం మరింత కృషి చేసి రాజకీయాలలో 50ఏళ్లకు పైగా సుదీర్ఘ ప్రయాణం చేసిన వనమాను భారీ ఓట్ల మెజారిటీతో మరోసారి గెలిపిద్దామన్నారు. తాను మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి కోనేరు సత్యనారాయణ (చిన్ని), ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



పోలింగ్ ప్రక్రియ విజయవంతానికి కృషి చేయండి

- ఈఆర్ఓ, అదనపు కలెక్టర్ రాంబాబు



నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అనేది ప్రధాన ఘట్టం అని, దీని విజయవంతం పోలింగ్ సిబ్బంది పని విధానం పై ఆధారపడి ఉంటుందని అశ్వారావుపేట ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. పోలింగ్ సిబ్బందికి నిర్వహించే శిక్షణ శిబిరం సోమవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో ప్రారంభించారు. ఈ శిక్షణను పరిశీలించ డానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ పోలింగ్ సామగ్రి అయిన బ్యాలెట్ బాక్సులు, యూనిట్‌లు, పోలింగ్ నిర్వహణ, ఓటు వేసే విధానాలు అవగా హణ చేసుకోవాలని ఆయన సూచించారు. మొదటి రోజు పీఓ, ఏపీఓలకు మొత్తం 280 మందికి నాలుగు గదుల్లో నలుగురు మాస్టర్ ట్రైన్స్ శిక్షణ ఇచ్చా రని తెలిపారు. ఈయన వెంట ఏఆర్ఓ, తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్, మండల నోడల్ అధికారి, ఎండీఓ శ్రీనివాస్ రావు ఉన్నారు.

ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని బెండాలపాడు పంచాయతీ గ్రామాలలో నల్లా నీళ్ల రావడంలేదని సోమవారం బాలికుంట మహిళలు ఖాళీ బిందెలు బకెట్లతో రోడ్డెక్కారు. రెక్కడితే గాని డొక్కాడని తమకు నీటి కష్టాలు వెంటాడు తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న మరమ్మతులు గురైన మోటర్లను బాగు చేయడం లేదు పూర్తిగా పాడైన మోటర్లను స్థానంలో కొత్త మోటర్లను పెట్టడం లేదని బాధితులు ఆరోపించా రు. ఎంతకీ నీళ్లు రాకపోవడంతో ఓపిక నశించిన మహిళలు ప్రజా సమస్యలను పట్టించుకోని నాయకులు ఓట్ల కోసం ఎట్లొస్తారో.. చూస్తామంటున్నారు. అధికారులైనా స్పందించి తాగునీటి కష్టాలను తీర్చాలంటూ కోరుతున్నారు.

సీపీఐ అభ్యర్థి కూనంనేనిని అసెంబ్లీకి పంపాలి

- రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

నవతెలంగాణ-పాల్వంచ

పేద ప్రజల గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు ఎర్ర జెండా ప్రజా ప్రతినిధులేనని, ఈ ఎర్ర జెండాను చట్టసభకు పంపాల్సిన భాధ్యతను అన్ని వర్గాల ప్రజలు స్వీకరించాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయం సీఆర్ భవన్‌లో మండల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి విశ్వనాథం హాజరై మాట్లాడారు. గడిచిన పదేళ్ళ కాలంలో రాష్ట్రంలో విచ్చలవిడి పాలన సాగిందని, పేదల పక్షాన గొంతు విప్పే నాదుడే కరువయ్యాడన్నారు. కాశాయ పార్టీతో అంతర్గత ఒప్పందం చేసుకొని కమ్యూనిస్టులను దూరం చేసుకున్నాడని ఇదే కేసీఆర్ పతనానికి నాంది కానుంద న్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, సుధాకర్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రచార రథాలకు పూజలు

నవతెలంగాణ-చర్ల

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార వాహనాలకు మండల నాయకులు ప్రత్యేక పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్ల ఆయిల్ బంక్ ఏరియాలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంకరాజు ఆధ్వర్యంలో ప్రచార వాహన రథలకు పూజ కార్యక్రమాలు నిర్వహించి ఎన్నికల ప్రచారం డోర్ టు డోర్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోదండరామయ్య, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కాపుల నాగరాజు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, గోంపల్లి సర్పంచ్ పున్నం శ్రీను, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, సతిష్, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్
- 3న నోటిఫికేషన్
- 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలి
- జిల్లా ఎన్నికల అధికారికి ఆదేశాలు



నవతెలంగాణ-పాల్వంచ

అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్ తెలిపారు. సోమవారం ఢిల్లీ నుండి పోలింగ్ సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు సమయపాలన పాటించాలని చెప్పారు. ప్రతి నామినేషన్ ఆన్ లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అందుబాటులో ఉన్న గుర్తులను మాత్రమే కేటాయించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి వినీత్, ఐటిడిఎ పిఒ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ రాంబాబు, సీజర్స్ కమిటీ అధికారులు మధుసూదన్ రాజు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



60 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలోనే చేశా


- ప్రచార సభలో ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-ఇల్లందు

గత 60 ఏళ్లలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ఇల్లందు నియోజకవర్గంలో చేశానని ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. సోమవారం పట్టణంలోని వార్డుల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రజలు హారతులు పట్టి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో ప్రచారం హోరెత్తింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆరు దశాబ్దాలలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలోనే చేశామని అన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వింత శిక్ష విధించిన ఉపాధ్యాయుడు

- చొక్కాలు ఇప్పించి మొబైల్‌లో చిత్రీకరణ
- ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు
- ఎస్ఐ శ్రీకాంత్ విచారణ



నవతెలంగాణ-అశ్వారావుపేట

మండలంలోని ఊట్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎంతో పాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా, వీరిలో బి.మోహన్ రావు అనే ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యకరంగా వ్యవహరించిన తీరు, అతని వైఖరి వివాదాస్పదమైంది. పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు గణితంలోని ఎక్కాలు సరిగ్గా చెప్ప లేదనే సాకుతో ఆయా విద్యార్థుల దుస్తులు విప్పించాడు. వారిలో ఇద్దరు విద్యార్థులను నాల్గవ తరగతి విద్యార్థినిలతో దుస్తులు విప్పించి అసభ్యంగా ప్రవర్తించిన తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. అంతే కాకుండా విద్యార్థులను ఒంటి పై చొక్కాలు లేకుండా తన మొబైల్ లో ఫొటోలు తీసి వారిని భయభ్రాంతులకు గురి చేసినట్లు తల్లిదండ్రులకు చెప్పారు. దాంతో సదరు ఉపాధ్యాయుడిని ప్రశ్నించేందుకు బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం పాఠశాల వద్దకు రాగా, అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాలేదు. దాంతో పాఠశాలలో తల్లిదండ్రులు ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో విధులకు హాజరు అవుతున్నాడని, ఇలాంటి పంతుళ్ల తో విద్యార్థినిలకు భద్రత ఏ విధంగా ఉంటుందని వారంతా ప్రశ్నిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి.శ్రీకాంత్ అక్కడికి చేరుకొని వారిని శాంతింపజేశారు. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై లిఖిత పూర్వకంగా పోలీస్ స్టేషన్, డీఈవో కు ఫిర్యాదు చేశారు. విద్యార్థులతో అనుచితంగా వ్యవహరించిన టీచర్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

9 స్థానాల్లో ఎంఎల్ పార్టీ పోటీ

- ఉమ్మడి జిల్లాలో రెండు, రాష్ట్రంలో ఏడు స్థానాలకు..
- వెల్లడించిన న్యూడెమోక్రసీ రాష్ట్ర నేతలు మధు, సాధినేని

నవతెలంగాణ-ఇల్లందు



వచ్చే 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నట్టు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధులు ప్రకటించారు. స్థానిక భగత్ సింగ్ విగ్రహం సమీపంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇల్లందు అసెంబ్లీ అభ్యర్థిగా మోకాళ్ళ కృష్ణ, పినపాక అసెంబ్లీ అభ్యర్థిగా ఈసం కృష్ణలు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. విప్లవ పార్టీలైన సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అనేక పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. కేసీఆర్ మోడీ ప్రభుత్వాల హయాంలో రాష్ట్రంలో దేశంలో అవినీతి నియంతృత్వ ప్రభుత్వాలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులను ప్రజలను విద్యార్థులను రోడ్డు కీడుస్తూ ఇబ్బందుల గురి చేశారని అన్నారు. బోడు, కొమరారం మండలాల గుర్తించాలని ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని సంవత్సరాల తరబడి ఆందోళన చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యేలు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇల్లందుకు ప్యాసింజర్ రైల్ కోసం ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. బస్ డిపో ఉన్నప్పటికీ చెప్పుకొని మురువ చూసి ఏడ్చేలా ఉందన్నారు. న్యూ డెమోక్రసీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు, గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, మండల వెంకన్న, జె సీతారామయ్య మోకాళ్ళ మురళీకృష్ణ, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమనేత జారేకే టికెట్..?

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



జారే ఆదినారాయణ తెలంగాణ సాధన కోసం ఉద్యమాలు చేసి ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనాలని, ప్రజలకు సేవ చేయాలని చిన్న నాటి నుండి ఎంతో కష్టపడి సాధించిన టీచర్ ఉద్యోగాన్ని కూడా లెక్కచేయకుండా ఉద్యోగం వదిలి పెట్టి ఉద్యమ నేతగా అశ్వారావుపేట శాసన సభ స్థానానికి 2014లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఓటమి విజయమని మెట్టు అనే నినాదంతో పట్టుబట్టిన విక్రమార్కుడు లాగా అను నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. ప్రజా సేవ చేస్తూ ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే వారిని పరామర్శిస్తున్నారు. ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా శాసన సభ స్థానానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఎంతో ఆశగా గత కొంత కాలంగా ఎదురు చూస్తూ ఉండటం గత రెండు మూడు రోజులు నుండి నియోజక వర్గంలో అన్ని మండలాల్లో ప్రచారానికి తిరగడానికి వాహనాలు కూడా సిద్ధం చేస్తున్నట్లు పలు సోషల్ మీడియా గ్రూపుల్లో చెక్కర్లు కొడుతుండటంతో కార్యకర్తలు అభిమానులు కచ్చితంగా జారే ఆదినారాయణకే టికెట్ వస్తుందని భావిస్తున్నారు. ఉద్యమ నేతగా ప్రజల్లో ఆదరణ ఉండటంతో కాంగ్రెస్ ప్రకటించే 3వ లిస్టులో కచ్చితంగా జారే ఆదినారాయణ పేరు వుంటుందని పలు గ్రామాల్లో ఆయన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు బాంబులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకోవడానికి అన్ని సిద్ధంగా పెట్టుకున్నారు. ఏది ఏమైనా బరిలో జారే నిలుస్తాడని పలువురు అభిమానులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.



12 కిలోల గంజాయి పట్టివేత

భద్రాచలం రూరల్ : 12 కిలోల గంజాయిని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. వివరాల ప్రకారం... కూనవరం చెక్ పోస్ట్ భద్రాచలం వద్ద పీఎస్ రావు ఎస్సై, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటకకు చెందిన ప్రభు, మంజునాథ్‌లు హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ మోటార్ సైకిల్ పై 12 కిలోల గంజాయిని ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు పరిసర ప్రాంతాలలో ఆనంద్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్‌లో సాయి కిరణ్‌కు అమ్మేందుకు తరలిస్తుండగా పట్టుపడినట్టు తెలిపారు. ఇద్దరు నిందితుల వద్ద నుండి 12 కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 3.45 లక్షలు ఉంటుందని తెలిపారు. సిఐ నాగరాజు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

తమ్ముడి చేతిలో అన్న హతం

ములకలపల్లి : కన్న తల్లిని కొట్టడాన్ని సహించలేక అన్నపై తమ్ముడు దాడిచేసి హతమార్చిన ఘటన ఆదివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మొగరాలగుప్ప గ్రామ శివారు డబుల్ బెడ్ రూమ్‌ల దగ్గర నివాసం ఉండే గిరిజన దంపతులు కీసరి పొట్టి, బల్లెమ్మ లకు ఇద్దరు సంతానం. వారిలో పెద్ద వాడైన రామారావు(32) మద్యానికి బానిసై పనిపాట లేకుండా తిరుగుతూ, మద్యం తాగటానికి డబ్బులు ఇవ్వాలంటూ తల్లిదండ్రులను వేధిస్తూ ఉండేవాడు. రోజూ మాదిరిగానే ఆదివారం రాత్రి మద్యం తాగటానికి పైసలు ఇవ్వాలని రామారావు తల్లితో గొడవ పడుతుండగా, అప్పుడే బయట నుండి ఇంటికి వచ్చిన చిన్న కొడుకు వెంకటేష్ తల్లి మీదకు వెళ్ళుతున్న అన్నను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో రామారావు, వెంకటేష్ నడుమ తోపులాట జరిగింది. కోపంతో వెంకటేష్ అన్న రామారావు తలపై కట్టెతో కొట్టడంతో రామారావు అక్కడికక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ వద్దిరాజు ఇల్లందు పర్యటన

"ప్రజా ఆశీర్వాద సభ" ఏర్పాట్లను పర్యవేక్షణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం



ఇల్లందు : రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంఛార్జి వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఇల్లందులో పర్యటించారు. 1న బుధవారం బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు "ప్రజా ఆశీర్వాద సభ" జరుగనున్న నేపథ్యంలో ఎంపీ రవిచంద్ర సభాస్థలిని, హెలిప్యాడ్ పనుల పురోగతిని పరిశీలించారు. సభ నిర్వహణ, ఏర్పాట్లకు సంబంధించి కొనసాగుతున్న పనులను మరింత వేగవంతం చేయాల్సిందిగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ తదితరులకు ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు. సలహాలిచ్చారు. పనుల్లో నిమగ్నమైన సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. డిఎస్పి రమణమూర్తి, సిఐ, ఇతర సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు.

ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపికలు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17 బాల బాలికల అథ్లెటిక్స్ ఎంపికల నవంబర్ 1వ తేదీ, అండర్ 14 బాలబాలికల అథ్లెటిక్స్, కబడ్డీ, హ్యాండ్ బాల్ ఎంపికలు నవంబర్ 2న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్నారని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే ఆసక్తి గల అండర్ 17 క్రీడాకారులు 1వ తారీఖు ఉదయం 9 గంటల లోపు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో హాజరుకావాల్సి ఉంటుంది. అండర్ 14 క్రీడాకారులు నవంబర్ 2వ తేదీన హాజరు కావాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే అండర్ 17 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరం 6వ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు అర్హులని చెప్పారు. వీరు 1 జనవరి 2007 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. 9,10వ తరగతిలో చదువుతున్న వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారా స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని చెప్పారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి ఇంటర్నెట్ మెమో డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ చేత సంతకం చేయించుకుని, కళాశాల బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు. అండర్ 14 క్రీడాకారులు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న వారు అర్హులని తెలిపారు. సూచించిన ధృవీకరణ పత్రములు తీసుకొని రాని వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఎంపికలకు అనుమతించబడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శులు కె.నర్సింహమూర్తి,స్టెల్లా ప్రేమ్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

గుడిలో..బడిలో...ప్రజల మదిలో...



- ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్న ఏకైక నాయకుడు కందాళ
- సమగ్ర అభివృద్ధి కోసం కందాళను గెలిపించండి
- ఇంటింటి ప్రచారంలో కందాళ విజయమ్మ, దీప్తిరెడ్డి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

నియోజకవర్గంలోని అన్ని గుడులకు, బడులకు తనవంతు సాయం చేసి ప్రజల మదిలో కందాల ఉపేందర్‌రెడ్డి ఉన్నారని, పాలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఆయనను గెలిపించు కోవాలని ఆయన సతీమణి విజయమ్మ కుమార్తె దీప్తి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాకరవాయి, బీరోలు గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో కందాల ఉపేందర్‌రెడ్డి పాలుపంచుకున్నాడని, ఏ ఒక్కరు ఆపదలో ఉన్నా ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే దృఢ లక్ష్యంతో తమ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని, ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలేరు నియోజకవర్గంలో ప్రజలను తమ కుటుంబ సభ్యుల్లా చూసుకున్నామని వారు చెప్పారు. విద్య ప్రాముఖ్యత ఉపేందర్ రెడ్డికి తెలుసు కాబట్టే ఏ ఒక్కరూ చదువును మధ్యలో ఆపేయకూడదని, పేదరికం అడ్డు రాకూడదని, పేదరికంలో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి ఉన్నత చదువులు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉన్నత చదువులు చదివించిన ఏకైక వ్యక్తి కందాల ఉపేందర్‌రెడ్డి మాత్రమే గుర్తుకొస్తారని ఆమె పునరుద్ఘాటించారు. పాలేరు ప్రజలకు మరింత సేవ చేసేందుకు వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించి శాసనసభకు పంపాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి ఏనుగుల మాలతి శ్రీధర్, కోట అశోక్ రెడ్డి, కొత్తపల్లి సత్తిరెడ్డి, బండారు దేవేందర్ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పాలేరుకి నేను గ్యారెంటీ ఇస్తున్నా

- ఎమ్మెల్యే అయిన ఏడాదిలోనే అమలు చేసి చూపిస్తా
- మాట ఇస్తున్నా తప్పేది లేదు
- కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేలకొండపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు గ్యారెంటీ ఇస్తున్నానని, ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోపే అమలు చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నేలకొండపల్లి మండలంలోని ఆచర్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాటం నృత్యాలు, పూలమాలలతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలు ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. తొలుత కాంగ్రెస్ పార్టీకి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ "మీకు తెలుసు గత పదేళ్లుగా నన్ను చూస్తూ వస్తున్నారు. నేను మాట ఇచ్చానంటే అది చేసి చూపిస్తా అందుకోసం ఎక్కడిదాకా అయినా వెళ్తా! మీ సాక్షిగా చెబుతున్నా పాలేరు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న నన్ను గెలిపించండి. మీ దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలోనూ అధికారంలోకి రాబోతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా నేను గెలిచిన ఏడాదిలోనే పాలేరు నియోజకవర్గానికి ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తా. ఇది పాలేరు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు తన స్పష్టమైన హామీగా చెబుతున్నా" అని అన్నారు. అందులో ప్రధానంగా పరిపాలన మౌలిక సదుపాయాల్లో భాగంగా ఆర్సీసీ వాల్ నిర్మాణం ద్వారా మున్నేరు వరదలకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. రూరల్ మండలంలో లేఔట్ల క్రమబద్ధీకరణ, పాలేరులో కొత్త బస్ టెర్మినల్, బచ్చోడు, బీరోలు, బంగ్లా రూట్ వంటి బస్ సర్వీసులు పునరుద్ధరణ చేస్తానన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు, ఇంటర్, డిగ్రీ పాస్ అయిన అర్హులైన యువతకు ప్రతి ఏటా జాబ్ మేళ, మత్స్య పరిశోధన కేంద్రంకు కావాల్సిన శిక్షణ గదులు, ఆడిటోరియం నిర్మాణం, ప్రతి మండలంలో యువత కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్కు స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తానన్నారు. అధ్వానంగా ఉన్న ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రులను 50 పడకల ఆసుపత్రులుగా మార్పు చేయిస్తా. తండాలకు కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కేంద్రాలుగా డెడికేటెడ్ అంబులెన్సు సర్వీస్ ఏర్పాటు చేయిస్తానన్నారు. సీతారామ ప్రాజెక్టు, కెనాల్ పనులు పూర్తి చేసి తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో ఆయకట్టు విస్తరణ, పూర్తిస్థాయిలో మద్దులపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి, పాలేరు చేపల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన చేస్తానని మాట ఇస్తున్నా అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీనరసయ్య, ఆరెకట్ల గురవయ్య, ఎనికే జానకిరామయ్య, మైసా శంకర్, చెరువు స్వర్ణ ఎంపీటీసీ రేగూరి వాసవి. కట్టెకోల సుధాకర్, సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, బచ్చలకూరి మైసయ్య పాల్గొన్నారు.



అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టండి



- ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి
- 7న పాలేరు అసెంబ్లీకి నామినేషన్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవ తెలంగాణ-ఖమ్మంరూరల్

రాబోయే ఎన్నికల్లో డబ్బు, కుల, మత, అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టి అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో సోమవారం పార్టీ ఖమ్మంరూరల్ మండల కమిటీ సమావేశం సిలువేరు బాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నున్నా మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు కులం, మతం, డబ్బు అవకాశవాద విధానాలతో ఎన్నికల్లో పోటీ చేయడానికి వస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అది అత్యంత ప్రమాదకర విధానమని, ఎన్నికల్లో వాళ్ళను ఓడించి అనునిత్యం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడే వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. పదవి వ్యామోహంతో, డబ్బుల సంచులతో ప్రజలను ప్రలోభ పెట్టి ఓటర్లను మాయ చేసి డబ్బు వెదజల్లి అధికార పీఠం చేజిక్కించుకునేందుకు వెంపర్లాడుతున్న ప్రతి ఒక్కరిని ఓడించాలని ప్రజలకు సూచించారు. పార్టీ రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ నవంబర్ 7వ తేదీన పాలేరు నియోజకవర్గానికి సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభ్యుదయవాదులు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, మండల ఇంచార్జ్ ఉరడీ సుదర్శన్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, తోట పెద్ద వెంకటరెడ్డి, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, మండల కమిటీ సభ్యులు వడ్లమూడి నాగేశ్వరరావు, రామయ్య, గాయత్రి, ప్రసాదరావు, శ్రీనివాసరావు, రంజాన్ పాషా, తాటి వెంకటేశ్వర్లు, ఎర్ర నరసింహారావు, తమ్మినేని వెంకట్రావు, కారుమంచి గురవయ్య, మేడికొండ నాగేశ్వరరావు, భూక్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం : కాంగ్రెస్ చెప్పినట్లుగానే మిర్యాలగూడతో పాటు వైరా అసెంబ్లీ సీట్లను సీపీఐ (ఎం)కు కేటాయించకపోతే లౌకిక శక్తులను కలుపుకొని విడిగా పోటీ చేస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో వేగినాటి వెంకట్రావు అధ్యక్షతన మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ముఖ్యుల సమావేశంలో నున్నా మాట్లాడుతూ లౌకికశక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆ ప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ గానీ, బీజేపీ అనుకూల శక్తులేవీ గెలవొద్దని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ఆ ప్రాధాన్యతను గుర్తించి మిర్యాలగూడతో పాటు వైరా స్థానాన్ని ఇస్తే కాంగ్రెస్‌తో పొత్తుకు తాము సిద్ధమన్నారు. భద్రాచలం నుంచి పాలేరు, అక్కడి నుంచి వైరా అన్నారు..ఇప్పుడు వైరా కూడా కాదంటే పొత్తు సాధ్యం కాదన్నారు. సీపీఐ(ఎం)కు సీటు ఇస్తే గెలవలేరని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఓట్లేస్తే తామెందుకు గెలవమని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) లేకుండా ఆ స్థానాల్లో కాంగ్రెస్ ఎలా గెలుస్తుందన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ(ఎం)కలిస్తే ఏంటో చూపించాలంటే ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని కోరారు. ఆ రకంగా జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విడిగా పోటీ చేయడం ఖాయమన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పొత్తు లేకపోతే పాలేరు నియోజకవర్గంలో ఒంటరిగానే పోటీ చేస్తామని, వామపక్షాలు కలిస్తే వామపక్షాలతో కలిసి పోటీ చేసేందుకు సిపిఎం సిద్ధంగా ఉందని ఆమె సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శీను, మండల నాయకులు పద్మనాభుల సుధాకర్, బింగి రమేష్, తుళ్లూరి నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకన్న, వశపొంగు వీరన్న, సైదులు, వెంకటరామిరెడ్డి, కొండేటి నిర్మల్‌రావు, పప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: ఒకటి రెండు రోజుల్లో పొత్తులపై కాంగ్రెస్ పార్టీ ఏమి తేల్చకపోతే పాలేరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో మండల సిపిఎం మండల అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. తోటకూరి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ మండల ఇన్చార్జి బుగ్గ వీటి సరళ, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి, మల్లెల సమ్మతరావు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు తుషాకుల లింగయ్య, మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

రౌడీలను 'భట్టి' ఎందుకు ప్రోత్సహిస్తున్నారు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ - బోనకల్



దొంగలు, రౌడీలైన ఉమ్మనేని బాబు, ఉమ్మనేని రమేష్‌లను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఎందుకు ప్రోత్సహిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మనేని బాబు పశువులను దొంగతనంగా అపహరించి వైరా సంతలో అమ్ముతుండగా పట్టుకున్న సంగతి కాంగ్రెస్ నాయకులకు తెలియదా అంటూ ప్రశ్నించారు. రమేష్ మహిళల మెడలో గొలుసులు, సెల్ ఫోన్లు దొంగతనాలకు పాల్పడుతూ అనేక కేసుల్లో ఉన్న విషయం కాంగ్రెస్ నాయకులకు తెలియదా అంటూ ప్రశ్నించారు. మల్లు నందినికి రమేష్ ప్రియ శిష్యుడని అన్నారు. గోవిందాపురంలో సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావును హత్య చేసిన వెంటనే మరుసటి రోజు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రమేష్‌ని కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారని, కాని సోమవారం వీళ్ళని పోలీస్ స్టేషన్లో హాజరపరిచింది ఎవరని ఆయన ప్రశ్నించారు. సస్పెండ్ చేసినప్పుడు రమేష్‌ను పోలీస్ స్టేషన్లో ఎలా హాజరపరిచారని, దీనికి వాళ్ళు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు కుటుంబం నేర స్వభావం కలిగిందన్నారు. వాళ్ళ తాత, పెదనాన్న లైఫ్ అనుభవించారని తెలిపారు. అటువంటి వాళ్లను కాంగ్రెస్ నాయకులు భుజాన వేసుకుని ప్రోత్సహించటం వల్లనే ఈరోజు హత్యలు చేసే వరకు వెళ్లారన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు పేరుతో గ్రామంలో సిపిఎం నాయకులను, కార్యకర్తలను హత్యలు చేసేందుకే వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రౌడీలను, తాగుబోతులను, గుండాలను గోవిందాపురం తీసుకువచ్చి నాగేశ్వరరావుని హత్య చేశారన్నారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన ఆర్కే అనే వ్యక్తి నాగేశ్వరరావు హత్యలో పాల్గొన్నాడని, తల్లి దండ్రులు మందలించడంతో పురుగు మందు తాగాడని, ప్రస్తుత ఆయన చావు బతుకుల మధ్య ఉన్నాడని దీనికి కారణం కూడా రమేష్ అన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో స్కూల్ అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేశారని తెలిపారు. మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన కూడా చేశారన్నారు. కాని అక్కడ స్కూలు ఎందుకు నిర్మించలేదో భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన స్థలంలో కూడా స్కూలు కట్టలేదంటే బాబు రౌడీయిజం ఎంత పెట్రేగిపోయిందో అర్థమవుతుంది అన్నారు. ఇటువంటి దొంగలను కాంగ్రెస్ నాయకుల ప్రోత్సహిస్తూ గ్రామంలో ప్రశాంత వాతావరణం దెబ్బతీస్తున్నా రన్నారు. రమేష్, బాబులు రౌడీలు, దొంగలు అని తెలియక ప్రోత్సహిస్తున్నారా లేక తెలిసి ప్రోత్సహిస్తున్నారో విక్రమార్క, నందిని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు నాయకులు కేతినేని ఇందు, గుగులోతు పంతు, ఏడు నూతల లక్ష్మణరావు, కోట కాటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాయం సీనియర్లను కలుపుకొని పోవాలి

నవతెలంగాణ-మణుగూరు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు వంటెద్దు పోకడలు మానుకొని సీనియర్ నాయకులను కలుపుకొని పోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గురజాల గోపి అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గోపి నాయకత్వంలో కమలాపురం గ్రామస్తుల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. కమలాపురం కమిటీ అధ్యక్షుడిగా మునిగేళ్ల లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా సొంతపురి కొండబాబు, జనరల్ సెక్రటరీగా గుమ్మల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా మునిగల వెంకటేశ్వర్లు, కమలాపురం మహిళా గ్రామ కమిటీ ప్రెసిడెంట్గా గుమ్మల లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా గుమ్మల దుర్గ, జనరల్ సెక్రటరీగా వాసం రమణ, జాయింట్ సెక్రటరీగా శ్యామల నర్సమ్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమలాపురం గ్రామస్తులు మాట్లాడుతూ మాకు పక్క ఇండ్లు నిర్మించి పరిష్కారం చూపించే నాయకులే గ్రామంలోనికి వచ్చి ఓట్లు అడగాలని అన్నారు. అనంతరం గోపి మాట్లాడుతూ రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కమలాపురం గ్రామస్తులకు పక్క ఇండ్లు నిర్మించి ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎండి నూరుద్దీన్, బూర్గుల కిరణ్ మోహన్, సురేష్, షబ్బీర్, ముత్తయ్య, కిషన్ నాయక్, మాధవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



2న టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-మణుగూరు

నవంబర్ 2న టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని ఏరియా ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభిప్రాయం మేరకు మణుగూరు ఏరియాలోని పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నవంబర్ 2న సాయంత్రం 05 గంటలకు ఈ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు, సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండా విజయకేతనం ఎగురవేసిందేకు కార్మిక వర్గాన్ని చైతన్య పరచి సమన్వయ దిశగా అడుగులు వేసేందుకు దిశ నిర్దేశం చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథులుగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య హాజరు కానున్నారని, విశిష్ట అతిథులుగా స్థానిక శాసన సభ్యులు రేగా కాంతారావు, మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత హాజరు కానున్నారని



వారితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా హాజరు అవుతారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా లోని అన్ని గనుల, డిపార్ట్ మెంట్‌ల ఫిట్ సెక్రటరిలు ఫిట్ కమిటీ సభ్యులు, టీబీజీకేఎస్ నాయకులు, శ్రేణులు కార్యకర్తలు, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ రవుఫ్, బ్రాంచి నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజి, యస్‌వియస్ యన్ వర్మ, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ, అశోక్, అన్ని గనుల డిపార్ట్ మెంట్‌ల ఫిట్ సెక్రటరీలు ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్యంపై కళాజాత

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని పలు గ్రామాలలో ఓటరు చైతన్యం పై నిరది కళాకారుల కళాజాత సోమవారం నిర్వహించినట్లు తెలిపారు. కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంరాల శాఖ అధికారి డీపీఆర్ఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక నిరధి కళారులు కళాజాత నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరు చైతన్యం కోసం పంచాయతీ కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో సారధి కళారులు కళాజాత నిర్వహించారు. ప్రజలు ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా ఓటు వేయాలని, ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లంకపల్లి కిరణ్, పంచాయతీ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కొంపల్లి చాలకృష్ణ, అలములకృసాభంగం, షేర్ మాసా, మిట్టపల్లి, నరంగల్, ముక్తవరం డి.లక్ష్మీ, గుగులోత్ నీల, షేక్ కౌసరే తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ చర్యలను ఆపాలి

నవతెలంగాణ-ఇల్లందు

పాలస్తీనా పై జత్యాహంకార ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ సైనిక దాడుల్ని అపాలని, తమ దేశ రక్షణ కోసం అలుపెరుగనిపోరాటం సాగిస్తున్న పాలస్తీనా ప్రజా పోరాటానికి సంగిభావం ప్రకటిస్తూ సోమవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు వి. కోటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరావు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవులు మధు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారి ఐలయ్య, గౌని ఐలయ్య, జె.సీతారామయ్య, ముక్తి సత్యం, నాగేశ్వరరావు, మురళీకృష్ణ, ఉదయ్, నరసింహారావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే మధిర అభివృద్ధి

పార్టీ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు

నవతెలంగాణ-మధిర

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు తెలిపారు. సోమవారం మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతు తెలపండి

ఎర్రుపాలెం :



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ అమలు పరిచిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చావా రామకృష్ణ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజక వర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తు పై ఓటు వేసి లింగాల కమల్ రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎరుపాలెం సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, సర్పంచ్ మొగిలి అప్పారావు, పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, చొప్పవరపు శ్రీనివాసరావు, ఇనుపలూరి భాస్కర్, పవన్ కుమార్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

టీపీసీసీ సభ్యులు నల్లపు

నవతెలంగాణ-చర్ల



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 6 గ్యారంటీల పథకాన్ని ప్రజలందరూ సద్వినియోపరుచుకోవాలని టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ కోరారు. సోమవారం మండల పరిధిలోని తిప్పపూరం, కిష్టారంపాడు, బత్తినపల్లి, చెన్నపురం, కమలాపురం, ఎర్రంపాడు తదితర గ్రామాల్లో ఆయన గడపగడపకు తిరుగుతూ... కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ పొదెం వీరయ్యకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాల్మన్ రాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్ నాయుడు, లీలా ప్రసాద్, కల్లూరి నాగేశ్వరరావు, వీరభద్రం, గోపాల్ రావు, చిట్టిబాబు, మల్లయ్య, సోడి నాగేశ్వరరావు, రాకేష్, ప్రశాంత్, సాయి కిరణ్, శశాంత్, సాయినాథ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'వైరా ప్రాజెక్ట్‌కు సాగర్ జలాలు విడుదల చేయాలి'

నవతెలంగాణ-వైరా

వైరా ప్రాజెక్ట్ కింద సాగు చేసిన 20 వేల ఎకరాల వరి పంట రక్షణకు తక్షణమే సాగర్ జలాలతో నింపాలని ఆయకట్టు పరిధి అఖిల పక్షం పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సోమవారం ఉదయం స్థానిక ఇండోర్ స్టేడియం ఆవరణలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన అఖిల పక్షం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ రాందాస్‌నాయక్, బొంతు రాంబాబు, పారుపల్లి కష్ణారావు, దాసరి దానేలు, శీలం వెంకట నర్సిరెడ్డి, యామాల గోపాలరావు, మందడపు మధుసూదన్‌రావు తదితరులు మాట్లాడారు. వ్యవసాయాధారిత ప్రాంతం అయిన వైరా మండల రైతులు పూర్తిగా ప్రాజెక్ట్ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, ఆ ప్రాజెక్ట్‌ను సాగు నీటి ప్రాధాన్యతను తగ్గించి మిషన్ భగీరథకు హెచ్చు ప్రాధాన్యతనిచ్చి పంటల భద్రతను సందిగ్ధంలో పడవేయటం సరికాదన్నారు. ఆయకట్టు రైతులకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేయక ముందే ఈ ప్రమాద హెచ్చరికను చేశామని, ఈ సందర్భంగా అధికారులు ఈ ఒక్క తడి మాత్రమే సాధ్యమని, మరో ఒకటి రెండు తడులకు నీటి లభ్యత ఉండదని, అద్భుతం జరిగితే తప్ప పంటలను రక్షించ లేమని చెప్పటం ఆందోళన కలిగించిందన్నారు. 13 అడుగుల నీటి మట్టం ఉన్న ప్రాజెక్ట్ నుండి వారం రోజులుగా కుడి, ఎడమ కాలువలకు నీరు వదిలారని, ఇప్పటికి సగం ఆయకట్టుకు నీరు అందలేదని తెలిపారు. 14.1 అడుగుల నీరు ఉన్నప్పుడు ఈ నెల 23 వ తేదీన నీరు విడుదల చేశారు. మిషన్ భగీరథ పేరుతో 14 అడుగుల నీటి మట్టం వద్ద సాగునీటి విడుదల నిలిపి వేసే నిబంధనలు ఎత్తి వేయాలని, సాగునీటికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, మిషన్ భగీరథ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అయితే ప్రాజెక్ట్‌ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చి ఏ పరిస్థితిలో అయినా పంటల రక్షణకు ఆందోళన లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో మంగళవారం ఆయకట్టు రైతులను సమీకరించి జిల్లా కలెక్టర్, నీటి పారుదలశాఖ సీఈ కార్యాలయాలకు వెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాలు సత్తుపల్లికి వెళుతునందున, సీఎం కేసీఆర్ పర్యటన కూడా ఉన్నందున అందరి దష్టికి తీసుకెళ్లి పంటలను కాపాడు కోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వైరా తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ సూతకాని జైపాల్, తోట నాగేశ్వరరావు, లింగన్న పాలెం మాజీ సర్పంచ్ తోటకూర రామారావు, పూసలపాడు సొసైటీ చైర్మెన్ గాలి శ్రీనివాసరావు, మధుసూదన్‌రావు, రామారావు, వీరభద్రమ్, శ్రీనివాసరావు, పొదిలి హరినాథ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

తనిఖీ బృందం కన్వీనర్ దామోదర్ రావు

నవతెలంగాణ-ఇల్లందు

భద్రత సూత్రాలను ఎల్లప్పుడు పాటిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తనిఖీ బృందం కన్వీనర్ అండ్ జీఎం (సెంట్రల్ వర్క్ షాప్) యాన్.దామోదర్ రావు అన్నారు. 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని తనిఖీ బృందం సోమవారం ఏరియా వర్క్ షాప్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్, ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్వీనర్ యాన్.దామోదర్ రావు రక్షణ పతకాన్ని ఎగురవేసి ఉద్యోగులందరూ రక్షణప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడారు. ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, విజయ శేకర్ బాబు(డిజియం)వర్క్ షాప్, మేనేజర్ పూర్ణచందర్, తనిఖీ బృంద సభ్యులు యం.కేశవరావు, ఎ.నటరాజ్ ప్రసాద్, వర్క్ మాన్ ఇన్స్పెక్టర్స్ క్రిష్ణ రావు, రమేష్, వర్క్ షాప్ ఇంజనీర్స్ పి.పవన్ కుమార్, వీరు నాయక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయురాలి మృతి

నవతెలంగాణ-పినపాక

మండలంలోని ఎంపీపీఎస్ దుగినేపల్లి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు అనురాధ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈమె గత కొన్ని రోజుల నుంచి అనారోగ్య కారణం హాస్పిటల్లో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. అనురాధ మృతి పట్ల టీఎస్టిటిఎఫ్ పినపాక శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నియంత పాలనకు చరమ గీతం పాడాలి

అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని

నవతెలంగాణ-ఎర్రుపాలెం

త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికలలో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చమర గీతం పాడే సమయం ఆసన్నమైనదని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్ మహమ్మద్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి తన సామభూతిని తెలిపారు. అనంతరం కాచవరం, నరసింహపురం గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు ఆమె వివరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణలో మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం

మైనారిటీ జిల్లా అధ్యక్షుడు
ఎండీ.యాకూబ్ పాషా

నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా యూపీఎస్సీ, సి.సాట్-2024 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన కొంతమందికి అన్యాయం జరిగిందని భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి.యాకుబ్ పాషా ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఆగష్టు నెలలో రాష్ట్ర వ్యాప్తంగా వంద మంది మైనారిటీలకు సివిల్స్‌లో ఉచిత శిక్షణ అందిస్తామని పేర్కొన్న అధికారులు, కేవలం 50 మందికి మాత్రమే అవకాశాన్ని కల్పిస్తూ జాబితను రూపొందించటం జరిగిందని, ఏ ప్రాతిపదికన అర్హుల జాబితాను రూపొందించారో స్పష్టత లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల అర్హులైన అనేక మంది మైనారిటీ అభ్యర్థులు నిరుత్సాహానికి గురవుతున్నారన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నోటిపికేషన్‌లో ప్రకటించిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వంద మందికి అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్ దృష్టికి తీసుకెళున్నట్లు యాకూబ్ పాషా విలేఖరులకు తెలిపారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన ఎమ్మెల్యేలను నిలదీయండి

నవతెలంగాణ-ఇల్లందు

విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను నిలదీయాలని, ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీలు మ్యానిపెస్టోలో చెప్పాలని పీడీయస్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సంధ్య, కాంపాటి పృధ్వీ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ భవనంలో సోమవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పీడీయస్యూ జిల్లా నాయకులు బానోత్ నరేందర్, యాగంటి వంశీవర్ధన్, రంగవల్లి, తరున్, బి.సాయి, గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డిపై దాడి హేయం

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దుండగులు హత్యాయత్నం చేయడాన్ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్‌రెడ్డిపై ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో కొత్త ప్రభాకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయని నామ పేర్కొన్నారు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ప్రభాకర్ రెడ్డిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారని తెలిపారు. ఈ ఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులు కరెక్ట్ కాదన్నారు. ఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా ఆయన్ని ఎదుర్కొనే సత్తా లేక ఈ విధమైన దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులంతా పార్టీలకతీతంగా ముక్త కంఠంతో ఖండించాలన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నామ ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుతంగా ఎన్నికల ప్రచారం చేసుకుంటున్న ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రజల చేతిలో గెలవడం చేత కాక దొడ్డిదారిన దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ దాడులను అందరూ తిప్పి కొట్టాలన్నారు.

బీఆర్ఎస్‌లోకి 60 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ- కల్లూరు

పట్నంలోని అంబేద్కర్ నగర్ చెందిన 60 కుటుంబాలు కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారికి బిఆర్ యస్ కండువులు కప్పి సోమవారం రాత్రి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్పందించి పార్టీలో చేరినందుకు అభినందించారు. పేదల పక్షాన బి ఆర్ఎస్ పార్టీ నిలబడి సంక్షేమ పథకాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, ధర్నా సి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.6లక్షల నగదు సీజ్

నవతెలంగాణ- ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా వల్లభి చెక్పోస్ట్ వద్ద సోమవారం నిర్వహించిన తనిఖీల్లో ఏపీ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రమైన ఖమ్మం వైపు కారులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా 1134 గ్రాముల ముక్కుపుడకలు, 14 రింగులు రూ6.90లక్షల విలువ చేసే బంగారాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్ల ఎస్సై గజ్జెల నరేష్ తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-ముదిగొండ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం గోకినేపల్లి, చిరుమర్రి తదితర గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బారాస ప్రభుత్వ హాయంలోనే ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు దరి చేరాయన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేయాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పార్టీ కార్యకర్తలను మీగడ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బంక మల్లయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ ని ఓడించి ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయాలి

తెలంగాణ ఉద్యమకారులు ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మెన్ డాక్టర్ క్రిష్ణారావు

నవతెలంగాణ-ఖమ్మం



తెలంగాణ సాధించి పదేండ్లలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులను విస్మరించిన కేసిఆర్‌ని ఈసారి ఓడించి పామ్‌హౌస్‌కే పరిమితం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల స్టిరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ క్రిష్ణారావు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మకు గిఫ్ట్ ఇవ్వాలని అన్నారు. మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోకుండా ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కేసిఆర్‌ని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంటికి పరిమితం చేసేదాకా ఉద్యమకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి విద్యాసాగర్, గోపగాని శంకర్‌రావు, గుంతేటీ వీరభద్రం, పద్మాచారి, ప్రభాకర్, మస్తాన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన పత్తిపాటి అచ్చమ్మ (93) గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అచ్చమ్మ మృతి చెందిన విషయం తెలిసిన స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల సామేలు సోమవారం మృత దేహాన్ని సందర్శించి నివాళలర్పించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నున్న మోహన్‌రావు, కన్నా జమలయ్య, బొడ్డపాటి ఇశ్రాయేలు, దోమందుల మోహనరావు, దొండపాటి వెంకటరత్నం, వేల్పుల యేసు పాదం, తిరుపతిరావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు ఉచిత బస్ పాస్ మేళా

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు లైన్స్ క్లబ్ వారి సహకారంతో అర్హులైన వికలాంగులందరికీ నేడు ఉదయం 9 గంటల నుండి కల్లూరు నూతన బస్టాండ్‌లో ఉచిత బస్ పాస్ మేళ నిర్వహించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత బస్ పాస్ మేళాకు అర్హులైన వికలాంగులందరూ సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్పోర్ట్ ఫోటో తీసుకుని వచ్చినట్లయితే వెంటనే బస్సు పాసు అందించనున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్లూరు మండల పరిధిలోని అర్హులైన వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనం పెరిగినా తగ్గిన ఆదాయం

జాతర ఆదాయం రూ.26.16 లక్షలు

నవతెలంగాణ-కారేపల్లి



ఇల్లందు ఏజన్సీ పరిధిలో అతి పెద్ద జాతర అయిన శ్రీకోటమైసమ్మ తల్లి జాతర హుండి లెక్కింపును దేవదాయధర్మదాయ శాఖా అధికారులు సోమవారం చేపట్టారు. దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత, ఆలయ ఈవో వేణుగోపాలాచార్యులు, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభిరామారావు పర్యవేక్షణలో సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య హుండి లెక్కింపు జరిపారు. విజయ దశమి సందర్భంగా 5 రోజుల పాటు నిరాటంకం జరిగిన జాతరకు వేలాది మంది జనం తరలి వచ్చినా ఈ సారి ఆదాయం రూ. 26.16 లక్షలు వచ్చింది. గతేడాదితో పోలిస్తే రూ.24వేల ఆదాయం తగ్గింది. దుకాణాల వేలం ద్వారా ఆదాయం పెరిగినా, హుండి ఆదాయం తగ్గింది. కానుకల ద్వారా ఆలయానికి రూ.6.96 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో వేణుగోపాలచార్యులు, చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభిరామారావులు తెలిపారు. గతేడాది కంటే హుండి రూ.10 వేలు, దర్శనాలు, వాహన పూజకు రూ.14 వేలు ఆదాయం తగ్గినట్లు తెలిపారు. జాతరను విజయవంతంగా నిర్వహించటానికి కృషి చేసిన పోలీసుల శాఖ, జాతరలో వైద్య శిబిరం నిర్వహించిన వైద్యశాఖ, స్థాయిన సర్పంచ్ బానోత్ బన్సీలాల్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కైలాస శర్మ, తోటకూరి వెంకటేశ్వర్లు, మూడు మోహన్‌చౌహాన్, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఎంపీటీసీ మూడు జ్యోతిమోహన్, ఆలయ సిబ్బంది పర్సా లలిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.



'లంచగొండి' తనం అతి ప్రమాదకరమైన జబ్బు

- ఏపీజీవీబీ అధికారులు నేహా, సుధీర్‌కుమార్

నవతెలంగాణ-సత్తుపల్లి

లంచగొండి తనం అనేది అతిపెద్ద ప్రమాదకరమైన జబ్బు అని ఏపీజీవీబీ భద్రాచలం రీజియన్ అధికారులు బి.నేహా, బి.సుధీర్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఏపీజీవీబీ సత్తుపల్లి బ్రాంచి మేనేజర్ జి ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి కళాశాలలో సోమవారం లంచం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించి ప్రతిభ కనపబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నేహా, సుధీర్‌కుమార్ మాట్లాడుతూ లంచ అనేది దేశ ఆర్థిక వ్యవస్థను దిగజారుస్తుందన్నారు. లంచగొండి తనాన్ని నిర్మూలించడానికి యువత కృషి చేయాలన్నారు. లంచ తీసుకుంటున్న సమాచారాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులకు, సెంట్రల్ విజిలెన్స్ కమిటీ అధికారులకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు అందించడం ద్వారా లంచం తీసుకోవడమనేది క్రమేపీ రూపుమాపవచ్చన్నారు. కార్యక్రమంలో గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ సుబ్బారావు, ఏపీజీవీబీ అధికారులు, స్థానిక బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నో అవమానాలు'

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నో అవమానాలు, అవహేళనలు జరిగాయని టీఆర్ఎస్ పార్టీ పాలేరు మాజీ ఇంచార్జ్, టీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ నెల్లూరు అచ్యుతరావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2001 నుండి ఇప్పటివరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మాకు మా నియోజకవర్గంలో ఉద్యమకారులకు ఎన్నో అవమానాలు అవహేళనలు జరిగాయని, ఉద్యమకారులను ఏ కార్యక్రమానికి పిలవడం లేదని, ఉద్యమంలో ఆర్థికంగా నష్టపోయి ఆరోగ్యాలు దెబ్బతిని ఇల్లు కూడా గడవని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ సాధించుకున్న తరువాత మాకు ఎటువంటి న్యాయము జరగలేదని, చివరి వరకు మేము ఆశగా ఎదురు చూశామని, కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఎటువంటి ఊసు లేదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో ఉద్యమకారుల ఓట్లు ఎలా ఉంటాయో చూపుతామని, పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థులను నిలుపుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోతు రమేష్ నాయక్, పూజల వెంకన్న, చామకూరి ఉపేందర్, పసులూరి బాబు బెల్లంకొండ నాగేశ్వరరావు, కళ్యాణం నాగేశ్వరరావు, కృష్ణ, అశోక్ రెడ్డి, చిన్నారెడ్డి, గంగారెడ్డి, పేర్ల మల్లయ్య, బోడ రాజు బాలాజీ, శ్రీను, చందులాల్, భాస్కర్, రాజేష్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సతీమణి ఇంటింట ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలోని 54వ డివిజన్‌లో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ అధ్వర్యంలో సోమవారం మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయుకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్చార్జి కోల్లు పద్మ, పార్టి నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా పాల్గొన్నారు.

మానవతారాయి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కల్లూరు

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ దామల రాజు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, పొంగులేటి మువ్వ కొండూరు సుధాకర అనుచరులు కాటేపల్లి కిరణ్, ఉబ్బెన శ్రీను, ఖమ్మం జిల్లా ఎస్టీసెల్ కోఆర్డినేటర్ గుగులోతు కృష్ణ, చల్లా ఆదినారాయణ, కర్నాటి వెంకటరెడ్డి, పాశం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీఓ, ఏపీఓ ట్రైనింగ్ క్యాంపును సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-వైరా

వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వైరా నియోజక వర్గ పోలింగ్ అధికారుల, సహాయకుల శిక్షణా శిబిరాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ వీపీ. గౌతం, పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్‌లు సందర్శించారు. శిక్షణా శిబిరంలో పాల్గొన్న పోలింగ్ అధికారుల సామర్థ్యాన్ని పరీక్షిస్తూ ప్రశ్నలు అడిగారు. వారికి కొన్ని సూచనలు చేశారు. ఎన్నికల్లో ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ఈవీఎం బాక్షులను భద్రపరిచిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. వారివెంట వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు మృతి

నవతెలంగాణ-కారేపల్లి

విశ్వేశ్వర విగ్నేశ్వర అర్చక పురోహిత సంఘం కారేపల్లి డివిజన్ అధ్యక్షుడు కారేపల్లి శివాలయ అర్చకులు గుండు రామచంద్రమూర్తి(58) సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఐదు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు ఆపరేషన్ నిర్వహించారు. అయన పరిస్థితి విషమించి మృతి చెందారు. అందరితో కలుపుగోలుగా ఉండి మండలంలో చిరపరిచుడు కావటతో కారేపల్లి మండల వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. గుండు రామచంద్రమూర్తి భౌతిక కాయానికి ప్రముఖ వ్యాపారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తెలిపారు.